సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

ఆదివారం 13-8-2017

సీమకు తొలిసారిగా తానా అధ్యక్ష పదవి



- తానాలో వివిధ హోదాల్లో 15యేళ్లగా సేవలందించా
- తెలుగువారి సంక్షేమం, పరిరక్షణే ధ్యేయం
- తెలుగు భాషాభివృద్ధి కోసం తానా కృషి
- సాక్షితో తానా అధ్యక్షుడు వేమన సతీష్

సీమవాసిగా గర్వపడుతున్నా..

జిల్లావాసి అయిన వేమన సతీష్ అమెరికాలో ప్రతిష్టాత్మకమైన తానా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చారు. రాజంపేటలో ఆదివారం పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. జిల్లాలోని ఓబులవారిపల్లె మండలంలోని బొమ్మవరం టీ కమ్మపల్లెకు చెందిన వేమన సతీష్ రాయలసీమ నుంచి తొలిసారిగా తానా అధ్యక్ష పదవి దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తెలుగు భాషాభివృద్ధికి పాటుపడతానని, మాతృభూమిని మర్చిపోనని తెలిపారు. ఆయనతో సాక్షి ప్రత్యేక ఇంటర్వ్యూ

- 7లో

గర్భిణులు 19,714, బాలింతలు 18,058 మంది



జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు	15
అంగన్‌వాడీ కేంద్రాలు	3,621
ఆరు నెలల నుంచి ఏడాదిలోపు చిన్నారులు	22,103 మంది
ఏడాది నుంచి మూడేళ్లలోపు వారు	77,399 మంది
మూడు నుంచి ఆరేళ్లలోపు	59,210 మంది
గర్భిణులు, బాలింతలకు నెలకు	25 గుడ్లు
నెలకు కేటాయించిన గుడ్లు	26,87,676
అందనవి	5 లక్షలు వరకు

ఐసీడీఎస్‌లో అక్రమాలు

- 2లో

కలెక్టర్ పర్యటన సందర్భంగా బయటపడిన వైనం

- గుడ్లు పంపిణీ చేయకుండా బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు
- రాజంపేట పరిధిలోని పలువురు అధికారులపై క్రమశిక్షణ చర్యలు
- అంగన్‌వాడీల్లో గుడ్ల వ్యవహారంపై విచారణ

గండి..భక్తులతో నిండి




గండిక్షేత్రంలో భక్తజనసందోహం, (ఇన్‌సెట్లో) మూలవిరాట్టు

-16లో

కడప-బెంగళూరు రైలుమార్గం.. ఆర్ఐడీసీలోకి..

- ✔ జాయింట్ వెంచర్‌లో రైలుమార్గానికి కదలిక
- ✔ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం
- ✔ త్వరితగతిన పూర్తికి రైల్వే, ప్రభుత్వ సన్నద్ధం
- ✔ నాలుగుదశలో రైలుమార్గం నిర్మాణానికి కృషి



రాజంపేట:

జిల్లావాసులకు ఊరటనిచ్చే విషయం. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన కడప–బెంగళూరు రైలుమార్గంలో మలిదశ పనుల విషయమై కదలిక మొదలైంది. ఆర్ ఐడీపీలోకి

- మిగతా 2లో

అడవే ఆధారం..!

6లో

పెళ్లంటే పందిళ్లు.. సందళ్లు

8,9 లో

కడప-బెంగళూరు రైలుమార్గం.. ఆర్ఐడీసీలోకి..

మొదటిపేజీ తరువాయి

ఆ మార్గాన్ని తీసుకోవడంతో కాస్తంత ఊరట లభించినట్లైంది. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం సంయుక్తంగా కలిసి కడప-బెంగళూరు రైల్వేలైన్ పూర్తిచేసేందుకు నడుంబిగించింది. జాయింట్ వెంచర్‌లోకి కడప-బెంగళూరు రైల్వే లైన్ తీసుకురావడంతో వీలైనంత త్వరలో పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. త్వరలో ఆ మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అడుగులు వేస్తున్నాయి.

రూ.100కోట్ల వ్యయంతో ఆర్ఐడీసీ

రూ. వందకోట్ల వ్యయంతో రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటైంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది . రైల్ నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా కేంద్ర రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఎంపిక చేసిన ప్రాజెక్టుల జాబితాలోకి కడప-బెంగళూరు రైల్వేలైన్ చేరింది. జాబితాలో చేరిన రాష్ట్రంలోని ఏడు రైల్వే ప్రాజెక్టుల్లో కడప-బెంగళూరు రైల్వేలైన్ ఒకటి కావడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రైల్వే ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయడానికి రైల్వే మంత్రిత్వశాఖ, ప్రభుత్వం ప్రణాళికలు, సమగ్ర నివేదికలు రూపొందిస్తోంది. .

రైలుమార్గం ఇలా...

కడప-బెంగళూరు మధ్య రైలుమార్గం నిర్మాణానికి 2010 సెప్టెంబరులో అప్పటి రైల్వేశాఖ మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారు. ఇది దివంగత సీఎం వైఎస్సార్ మానసపుత్రిక. ఈ రైలుమార్గానికి 2008-2009 బడ్జెట్‌లో ఆమోదం లభించింది. రూ.1,000 కోట్ల అంచనా వ్యయంతో రైలుమార్గం నిర్మాణ పనులు మొదలయ్యాయి. 258 కిలోమీటర్ల మేర రైలుమార్గం నిర్మాణానికి 1, 531ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. మొత్తం ఐదేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పుడు ఆ లక్ష్యం ఐదేళ్లు కాదు కదా..15యేళ్లు దాటిపోయేటట్లు కనిపిస్తోంది. భూసేకరణకు రూ.199.2కోట్లు కేటాయించారు. కాగా

- 2016-2017లో రూ.58కోట్లు, 2017-2018లో రూ.240కోట్లు కేటాయించారు. కాగా మొదటి దశలో భాగంగా ఇప్పటికే పెండ్లిమర్రి వరకు లైను సిద్ధం చేసి డెమో రైలును నడపిస్తున్నారు. మొత్తం నాలుగుదశల్లో కడప-బెంగళూరు రైలుమార్గం చేపట్టాలని రైల్వేశాఖ నిర్ణయించుకుంది.

నిర్మాణ దశలు ఇలా...

- మొదటిదశలో రూ.153 కోట్లు కేటాయింపులు జరిగాయి. భూసేకరణకు సంబంధించి రూ.89 కోట్లలో రూ.20కోట్లు రైల్వేశాఖ వ్యయం చేసింది. ఈ దశలో 21.8 కిలోమీటర్ల వరకు లైన్ నిర్మాణం చేపట్టారు. కడప నుంచి గంగనపల్లె, పెండ్లిమర్రి వరకు పట్టాలు వేశారు. 311.84 ఎకరాల భూమిని సేకరించారు. 54 చిన్న బ్రిడ్జిలు, ఆరుపెద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. రూ.199.2కోట్లు నిర్మాణం కోసం వ్యయం చేశారు.
- రెండవదశలో పెండ్లిమర్రి-రాయచోటి, రాయచోటి టు ఊయ్యాలపాడు (చిత్తూరు)వరకు లైన్‌ను చేపట్టనున్నారు.
- మూడవదశలో మదనపల్లె రోడ్డు టు మదగటట్ట (ఆంధ్రప్రదేశ్ సరిహద్దు) మదగట్టడు ముల్బాగల్ (కర్నాటకరాష్ట్ర సరిహద్దు)లైను పూర్తి చేయాలనుకుంటున్నారు.
- నాలుగదశలో ముల్బాగల్ టు కోలార్ వరకు నిర్మాణం చేపట్టేలా కడప-బెంగళూరు రైల్వేలైన్ రూపకల్పన చేసుకుంది.

సుధీర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక ఆత్మారామస్వామి ఆలయంలో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సుధీర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. సుధీర్‌రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకుని ప్రజా సేవలో పాల్గొనాలని ఆ పార్టీ నాయకుడు బారెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. శనివారం గణపతి హోమం, సూర్య, అంగారక, శుక్ర, శని, శ్రీరుద్ర, లక్ష్మీనారాయణ, మహాసుదర్శన, ఆయుష మృత్యుంజయ హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతు నరసింహారెడ్డి, వెంకటాపురం పుల్లారెడ్డి, నారపురెడ్డి, నిడ్జి రాజారెడ్డి పాల్గొన్నారు.



హోమం చేస్తున్న వేదపండితులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

గ్రామీణులకు పెరగనున్న సేవలు

కడప ఎడ్యుకేషన్: గ్రామీణ ప్రజలకు పంచాయతీరాజ్ సేవలు మరింత దగ్గర కానున్నాయి. గతంలో ఉన్న 321 కస్టర్లు కాకుండా జిల్లావ్యాప్తంగా మరో 125 నూతన కస్టర్లు అదనంగా రానున్నాయి. గతంలో 3 నుంచి నాలుగు పంచాయతీలు కలుపుకొని ఒక క్లస్టర్‌గా ఉండేవి. అలాంటిది ప్రభుత్వం తాజాగా 1700 నుంచి 2 వేలు జనాభా ఉన్న రెండు పంచాయతీలను కలిపి ఒక కస్టర్‌గా చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తు కూడా మొదలై దాదాపు పూర్తి అయినట్లు తెలిసింది. ఫలితంగా జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 321 క్లస్టర్స్ తోపాటు మరో 125 కొత్త క్లస్టర్లు రానున్నాయి. పెరిగిన కస్టర్లకు అనుగుణంగా మరో 125మంది పంచాయతీ సెక్రటరీలు కూడా రానున్నారు. వీటితోపాటు ప్రతి కస్టర్‌కు ఒక నూతన కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు ఆపరేటర్‌ను కూడా నియమించనున్నారు. దీంతో చాలామందికి ఉపాధి దొరకనుంది. జిల్లావ్యాప్తంగా 125 అదనపు కస్టర్లతోపాటు 125మంది సెక్రటరీలు 2వందల నుంచి 250 మంది వరకూ కంప్యూటర్ ఆపరేటర్ల కొలువులు లభించనున్నాయి.



చెన్నూరు మండలంలోని ఓ గ్రామం

- 2వేల జనాభా ఉన్న ప్రతి రెండు పంచాయతీలు ఒక కస్టర్‌గా ఏర్పాటు
- జిల్లావ్యాప్తంగా పెరగనున్న 125 క్లస్టర్లు
- అదనంగా రానున్న 125మంది కార్యదర్శులు
- ప్రతి క్లస్టర్‌కు ఒక కంప్యూటర్ ఆపరేటర్ నియామకం
- అదనంగా పలువురికి జీవనోపాధి
- పూర్తయిన కసరత్తు

ప్రత్యేక చర్యలు

గతంలో 3 నుంచి 4 క్లస్టర్లకు కలిసి ఒక కార్యదర్శి ఉండేవాడు. దీంతో విస్తీర్ణం పెరగడంతోపాటు జనాభా కూడా అధికంగా ఉండటంతో అందరికీ సరైన సేవలు అందేవికావు. ప్రస్తుతం పెరిగిన కస్టర్లకు నూతన పంచాయతీ సెక్రటరీలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, ప్రజలకు పలు సర్టిఫికెట్లతోపాటు ఇంటిపన్ను, నీటిపన్ను, ఇతర సేవలు త్వరగా అందే అవకాశాలున్నాయి. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి వైపు పయనించనున్నాయి.

కసరత్తు పూర్తి



ప్రభుత్వ నిబంధనల మేరకు 1700 నుంచి 2వేల జనాభా కలిగిన ప్రతి రెండు పంచాయతీలకు కలిపి ఒక కస్టర్‌గా ఏర్పాటు చేయమంది. ఇందుకోసం కసరత్తు కూడా పూర్తయ్యింది. నివేదికలను ప్రభుత్వానికి పంపాము. త్వరలో సెక్రటరీల నియామకాన్ని కూడా ప్రభుత్వం చేపడుతుంది. అలాగే ప్రతి కస్టర్‌కు ఒక కంప్యూటర్‌ను ఇస్తాం. ఇందుకోసం కంప్యూటర్ అపరేటర్లను కూడా నియమిస్తాం.

– సుబ్రమణ్యం,జిల్లా పంచాయతీ అధికారి

ఐసీడీఎస్‌లో 'అక్రమాలు'

సాక్షి కడప : ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం చిన్నారుల పాలిట శాపంగా మారుతోంది. ఐసీడీఎస్‌లో అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పలుచోట్ల నాసిరకం కూరగాయలు సరఫరా చేస్తుండటంతో అవి కుళ్లిపోతున్నాయి. మరికొన్నిచోట్ల గుడ్లకు ఎగనామం పెడుతున్నారు. ఇదేమని అడిగే అధికారులు లేకపోవడంతో చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం కాస్త అక్రమార్కులకు ఆహారంగా మారుతోంది. బాలింతలు, గర్భిణులు, చిన్నారుల కడుపు కొట్టి పలువురు సొమ్ములు వెనకేసుకుంటున్నారు. చిన్నారులకు కొన్ని నెలలుగా గుడ్లు అందించలేదన్న వ్యవహారం రెండురోజుల క్రితం సాక్షాత్తు కలెక్టర్ బాబూరావునాయుడు రాజంపేట పరిధిలోని ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తే బయటపడింది. ఇలా ఒకచోటే కాదు...చాలాచోట్ల వ్యవహారం నడుస్తున్నట్లు తెలియవచ్చింది.

రాజంపేటలో బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు

జిల్లాలోని కడప, కమలాపురం పరిధిలో తమ్ముళ్ల పోరుతో గుడ్ల పంపిణీకి ఎగమనామం పెట్టారు. ఇప్పటికీ గుడ్ల పంచాయితీ తెగలేదు. మరోపక్క రాజంపేటలో కొన్ని కేంద్రాలకు గుడ్లు రెండు, మూడు నెలలుగా పంపిణీ చేయకుండానే బిల్లులు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల పంపిణీ చేసినా నాసిరకం సరఫరా చేసినట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఒక్క రాజంపేట పరిధిలోనే కాకుండా జిల్లాలో అనేక చోట్ల గుడ్ల పంపిణీలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఇన్‌చార్జి పీడీ మమత విచారిస్తున్నట్లు తెలిసింది. నిక్కచ్చిగా వ్యవహరించడంతోపాటు పిల్లల కడుపుకొట్టి జేబులు నింపుకొనే వ్యవహారంపై శనివారం సీడీపీఓలతోపాటు కొంతమంది సూపర్‌వైజర్లపై మమత సీరియస్ అయ్యారు.

విచారణకు ఆదేశించిన కలెక్టర్

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారు. అందుకు సంబంధించి ఆయన తనిఖీ చేసిన కేంద్రంలోనే గుడ్ల సరఫరా ఆగిపోవడంతోపాటు పలుచోట్ల బిల్లులు చేసుకున్నట్లు ఆయన దృష్టికి రావడంతో ఆశ్చర్యపోయారు. వెంటనే ఇన్‌చార్జి పీడీ మమతను విచారణకు ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా రాజంపేట పరిధిలోని కొంతమంది సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడంతోపాటు సీడీపీఓపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఇన్‌చార్జ్ పీడీ సిద్ధమయ్యారు. అంతేకాకుండా సమీక్షలో కూడా కలెక్టర్ మండిపడినట్లు తెలియవచ్చింది. ప్రధానంగా శాఖలో పనిచేస్తున్న సిబ్బంది పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశానుసారం ఇన్‌చార్జి పీడీ మమత సీడీపీఓలతో సమీక్షించారు.

అమ్మాయిని ఎరచూపి..

- వ్యాపారి వద్ద రూ.70 వేల నగదు దోపిడీ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మదనపల్లె క్రైం :

అమ్మాయిని ఎరచూపి వ్యాపారి వద్ద రూ.70 వేల నగదును దొంగలు దోపిడీ చేశారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి మదనపల్లెలో చోటు చేసుకుంది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం పట్టణం బీడీల కాలనీకి చెందిన బియ్యం వ్యాపారి కొండా బుడ్డారెడ్డి(52)కి 10 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. సీజన్‌లో పంటలు పండిస్తూ చుట్టుపక్కల రైతుల నుంచి వరిధాన్యం సేకరించి కర్ణాటకలో విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను గురువారం 130 బస్తాల బియ్యాన్ని కర్ణాటకలోని కోలారు జిల్లా బంగారుపేటకు తీసుకెళ్లి అక్కడ ఓ హోల్ సేల్ వ్యాపారికి రూ.71 వేలకు విక్రయించాడు. నగదుకు బిల్లులు తీసుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు.

రూ. వెయ్యికే అమ్మాయని చెప్పి...

మదనపల్లె ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి టీ తాగేందుకు ఆవరణలోని టీస్టాల్‌కు వెళ్లాడు. అక్కడ టీ తాగుతుండగా ఇద్దరు యువకులు వచ్చి పరిచయం చేస్తుకున్నారు. తమది కూడా వైఎస్సార్ కడప జిల్లా అని నమ్మించి ఇక్కడికి సమీపంలోని సీటీఎం రోడ్డులో తమ ఇల్లు ఉందని చెప్పారు. ఇంటికి ఆనుకునే అన్ని సౌకర్యాలున్న ఇల్లు ఉందని, అమ్మాయితో ఒకరాత్రి గడిపేందుకు రూ.1000 ఇస్తేచాలని తెలిపారు. వారి మాటలను నమ్మిన బుడ్డారెడ్డి న.. వారితో కలిసి ఆటోలో సీటీఎం రోడ్డు వైపు వెళ్లారు.

రూ.70 వేలు దోచుకెళ్లిన యువకులు

దేవతానగర్ రాజరాజేశ్వరి గుడి వద్ద ఆటో నిలపడంతో ముగ్గరూ దిగి సమీపంలోని చెట్లపొదల్లోకి వెళ్లారు. ఇద్దరు యువకులు బుడ్డారెడ్డిపై దాడి చేసి చావబాదారు. నోట్లో గుడ్డలు కుక్కి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనను చంపొద్దని అతను వేడుకోవడంతో అతని వద్ద ఉన్న రూ.70 వేలు దోచుకుని పారిపోయారు. అర్ధరాత్రి బుడ్డారెడ్డి నడుచుకుంటూ తిరిగి బస్టాండుకు చేరుకుని, జరిగిన విషయాన్ని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ సునీల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



దోపిడీకి గురైన వ్యాపారి బుడ్డారెడ్డి

ఇద్దరు ట్రాలీల దొంగలు అరెస్ట్



నిందితులతో రూరల్ సీఐ ఓబులేస్సు

రాజుపాళెం : రాజుపాళెం మండలంలోని చిన్నశెట్టిపల్లె గ్రామానికి చెందిన ఎత్తపు రామసుబ్బారెడ్డి, కడప అక్కాయపల్లెకు చెందిన సిగిరెడ్డయ్య అనే ట్రాక్టరు ట్రాలీల దొంగలను అరెస్ట్ చేసినట్లు ప్రొద్దుటూరు రూరల్ సీఐ ఓబులేసు తెలిపారు. రాజుపాళెం పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం వీరి వివరాలను వెల్లడించారు. 'వీరిద్దరు కలిసి నాలుగేళ్ల నుంచి పాత ట్రాక్టర్ల వ్యాపారం చేసేవారు. ఈ మధ్య వ్యాపారం సక్రమంగా లేకపోవడంతో ఆదాయం కోసం దొంగతనాల బాట పట్టారు. గతేడాది నవంబరు నుంచి ఆగస్ట్ వరకు వివిధ గ్రామాల్లో ట్రాలీలను దొంగలించారు. దీంతో దీనిపై నిఘా పెట్టిన ప్రొద్దుటూరు పోలీసులు.. ప్రొద్దుటూరు ఎంజీ ఆటోనగర్‌లో వీరిద్దరని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.3 లక్షల విలువ చేసే మూడు ట్రాక్టర్ ట్రాలీలను రికవరీ చేశామ'ని సీఐ తెలిపారు. ముద్దాయిలను కోర్డులో హాజరు పరుస్తామని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో లారీ డ్రైవర్ మృతి



మృతి చెందిన డ్రైవర్ అమరేశ్వర్

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలంకూరు ఐసీఎల్ సమీపంలోని కాశీనాయన దేవాలయం వద్ద లారీ డ్రైవర్ మహాంకాళీ అమరేశ్వర్(35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్‌ఐ వెంకటనాయుడు శనివారం తెలిపారు. గుంటూరు జిల్లా మాచర్ల టౌన్‌లోని గాంధీనగర్ కాలనీకి చెందిన అమరేశ్వర్‌కు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. రాజమండ్రి నుంచి చిలంకూరు వరకు ఎర్ర మట్టి లోడ్‌తో వచ్చిన డ్రైవర్... చిలంకూరు వద్ద లారీ పైభాగంలో పట్టలు కట్టుకుంటున్నాడు. ఆ సమయంలో ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలాడు. క్లీనర్ నాగరాజు, ఇతర లారీ డ్రైవర్లు స్పందించి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిక్షించిన వైద్యులు మార్గమధ్యలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మృతుడి అన్న వెంకయ్య.. ఆస్పత్రికి చేరుకుని తన తమ్ముడికి ఎలాంటా అనారోగ్యం లేదన్నారు. తమ్ముడి మృతిపై అనుమానం ఉందని పూర్తి విచారణ చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి వ్యక్తి మృతి



మృతి చెందిన గంగులయ్య

పులివెందుల టౌన్ : పట్టణంలోని సుజాత హాలు సమీపంలో ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా గంగులయ్య(29) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడి మరణించారు. శనివారం విశ్వనాథరెడ్డి కన్‌స్ట్రక్షన్‌లో నిర్మిస్తున్న భవనం ఫ్లోరింగ్ పనులు గంగులయ్య చేస్తుండగా.. మెట్లపై నుంచి జారి కింద పడ్డాడు.

దీంతో అతన్ని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సల అనంతరం స్వగ్రామమైన బ్రాహ్మణపల్లెకు తీసుకెళ్లారు. అనంతరం ఛాతి నొప్పి అధికంగా ఉండటంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య అంజనమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు.

కొనసాగుతున్న ఏనుగుల దాడులు



ఏనుగుల దాడిలో ధ్వంసమైన అరటి

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు మండలంలో వారం రోజులుగా ఏనుగులు ఏదో ఒక ప్రాంతంలో దాడులు చేస్తూ ప్రజలు, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి మండలంలోని పుత్రాజుగారిపల్లి, వీపీఆర్ కండ్రిక, శెట్టిగుంట తదితర ప్రాంతాల్లో గజరాజులు పంట పొలాలపై పడి బీభత్సం సృష్టించాయి. పుత్రాజుగారిపల్లికి చెందిన బొమ్మరాజు రవికుమార్ అరటి పొలాన్ని ధ్వంసం చేశాయి. మిగిలిన గ్రామాల్లో మామిడి, బొప్పాయి అరటి పంటలపై దాడి చేయడంతో పాక్షికంగా తోటలు ధ్వంసమయ్యాయి. దెబ్బతిన పంటలను వీఆర్వో నిరంజన్ పరిశీలించారు. ఏనుగుల దాడి తీవ్రతరం కావడంతో రైతులు చేతికివచ్చిన పంటను దక్కించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

రాయచోటిలో పట్టపగలే చోరీ

- అపహరణకు గురైన 12 తులాల బంగారం, రూ.2.40 లక్షల నగదు



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ మహేశ్వర్‌రెడ్డి

రాయచోటి రూరల్: రాయచోటి పట్టణ పరిధిలోని కె.రామాపురం ప్రాంతం ఆరు ఇళ్ల వీధిలో శనివారం పట్టపగలే చోరీ జరిగింది. తాళాలు వేసిన ఇంట్లోకి చొరబడిన దుండగులు సుమారు 12 తులాల బంగారు, రూ.2.40 లక్షల నగదును దోచుకెళ్లారు. బాధితుడు వీరబల్లి మండలం సాక్షి విలేకరి మన్నూరు వలీబాషా కథనం మేరకు వివరాలు... ఉదయం 8.30 గంటలకు తన భార్య ఉద్యోగానికి, తన కుమార్తె స్కూల్‌కు వెళ్లగా.. తాను కూడా విధి నిర్వహణ నిమిత్తం ఇంటికి తాళం వేసి కడపకు వెళ్లినట్లు తెలిపారు. సాయంత్రం 4గంటలకు వచ్చి చూడగా ఇంటి తలుపులకు ఉన్న గెడె విరిగిపోయి ఉండడం గమనించి బిత్తెరపోయారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాను పగులగొట్టి అందులోని బంగారు, నగదును దోచికెళ్లినట్లు బాధితుడు వాపోయాడు. విషయం తెలుసుకున్న రాయచోటి ఆర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి, ఎస్‌ఐలు రమేష్‌బాబు, మైనుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

విద్యుత్ ఏఈ నిర్లక్ష్యంతో ఒకరు మృతి

పుల్లంపేట : విద్యుత్ తీగలు తగులుకుని ఓ బాలుడు మృతి చెందగా, మరో చిన్నారి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. ఈ ఘటన పుల్లంపేట మండలంలోని అప్పయ్యరాజంపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు.. గ్రామంలోని మసీదు పక్కన ఓ ఇంటిపై విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. మసీదు మత గురువు హజరత్ మహ్మద్ కుమారుడు మహ్మద్‌ఖలీల్ (8), రెహమాన్ (5) ఇద్దరూ మిద్దెపైన ఆడుకుంటన్నారు. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలడంతో ఖలీల్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన రెహమాన్‌ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని గతంలో అనేకమార్లు విద్యుత్ ఏఈగా పనిచేసిన బాలసుబ్రమణ్యంకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఆయన నిర్లక్ష్యానికి శనివారం ఓ బాలుడు తనువు చాలించాల్సి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్కూటర్ ఢీ కొని వృద్ధుడికి తీవ్రగాయాలు

రైల్వేకోడూరు అర్బన్ : రోడ్డు దాటుతున్న వృద్ధుడిని స్కూటర్ ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలు.. రైల్వేకోడూరు పట్టణానికి భాకరాపేట నుంచి వెంకటయ్య అనే వృద్ధుడు తన బంధువులతో కలిసి వచ్చాడు. శనివారం ఉదయం పాత బస్టాండు వద్ద డివైడర్ దాటుతుండగా అటువైపు నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీ కొంది. ఈ ఘటనలో వృద్ధుడి కుడికాలు పూర్తిగా విరిగింది. స్థానికులు 108కు ఫోన్‌చేసి బాధితుడిని తిరుపతికి తరలించారు.

డ్రైవర్‌కు మూర్ఛ

- అదుపుతప్పి ఆటోను ఢీకొన్న లారీ



బోల్తాపడ్డ లారీ

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని అనంత రాజంపేట పంచాయతీ ప్రధాన రహదారి మలుపువద్ద శనివారం ఉదయం కడప నుంచి తిరుపతివైపు వెళుతున్న లారీ డ్రైవర్ కుమార్‌కు మూర్ఛ రావడంతో ముందు వెళుతున్న ఆటోను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో లారీ బోల్తా పడింది. అయితే ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. స్థానికులు గమనించి లారీ డ్రైవర్‌ను 108 వాహనంలో రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందజేశారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

దొంగ అరెస్ట్.. బంగారు చైన్ స్వాధీనం

కడప అర్బన్ : కడప నగరంలోని ఓ ఇంట్లో చొరబడి మహిళ గొంతు నులిమి ఆమె బంగారు చైన్‌ను దోచుకెళ్లిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వర్ రెడ్డి వెల్లడించారు. కడప చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో నివాసముండే చంద్రకళ అనే మహిళ ఇంట్లోకి చొరబడిన అనిల్ కుమార్.. ఆమె గొంతు నులిమి బంగారు చైన్‌ను దోచుకెళ్లినట్లు డీఎస్పీ తెలిపారు. వ్యసనాలకు బానిసైన నిందితుడు చోరీల బాట పట్టాడని.. అనిల్‌ను అదుపులోకి తీసుకుని అతని నుంచి చైన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సమావేశంలో సీఐ రామకృష్ణ చిన్నచౌక్ సీఐ బీ రామకృష్ణ, సీసీఎస్ ఎస్‌ఐ జీవన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పాత బస్టాండులో తృటిలో తప్పిన ప్రమాదం



పెచ్చులూడిన శ్లాబ్

కడప వైఎస్ఆర్ సర్కిల్ : నగరంలోని పాత బస్టాండులో ప్రయాణికులకు తృటిలో ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పాత బస్టాండులోని శ్లాబ్ పైపెచ్చులూడి కింద పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పెచ్చులూడే సమయానికి ముందు అక్కడ ప్రయాణికులు గుమిగూడి ఉన్నారు. అయితే సమయానికి గమ్యానికి వెళ్లాల్సిన బస్సు రావడంతో ప్రయాణికులు అక్కడి నుంచి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. పాత బస్టాండులోని శ్లాబ్ తరచూ ఊడిపోతోందని, ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఇదే శ్లాబ్ ఊడి పడుతున్న విషయాన్ని పలు మార్లు సాక్షి ప్రచురించినా అధికారులు స్పందించక పోవడం గమనార్హం.

వైఎస్సార్ జిల్లా | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి

విద్యుత్ జాప్యానికి పరిహారం పొందొచ్చు

వినియోగదారులారా..గమనించండి

కడప అగ్రికల్చర్:

విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే విద్యుత్‌శాఖ వారు అపరాధ రుసుం వసూలు చేస్తారు. అదే విద్యుత్ శాఖ సేవల్లో జాప్యం చేస్తే వినియోగదారులు పరిహారం పొందే అవకాశం ఉంది.

- ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ సమస్య తలెత్తితే నగర, పట్టణ ప్రాంతాల్లో 4 గంటల్లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 12 గంటల్లోపు సమస్య పరిష్కరించాలి. విద్యుత్‌ను పునరుద్ధరించకపోతే ఫిర్యాదుదారునికి రోజుకు రూ.50ల చొప్పున పరిహారం విద్యుత్ సంస్థ చెల్లించాలి.
- ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైతే నగర, పట్టణ ప్రాంతాల్లో 12 గంటల్లోపు సరిచేయాలి. నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారం కాకపోతే ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఎంత మంది వినియోగదారులు ఉంటే అంతమందికీ సర్వీసుకు రూ.25ల చొప్పున రోజు వారీగా చెల్లించాలి.
- వినియోగదారునికి ఒక్కోసారి వేలల్లో, లక్షల రూపాయల్లో



బిల్లులు వస్తుంటాయి. ఇలాంటి సమస్య వచ్చిన 24 గంటల్లో పరిష్కరించాలి. పరిష్కరించలేకపోతే బాధిత వినియోగదారునికి రోజుకు రూ.25ల లెక్కన పరిహారం చెల్లించాల్సిందే.
- విద్యుత్ బిల్లులు చెల్లించని వినియోగదారుల కనెక్షన్‌ను ఆ శాఖ సిబ్బంది తొలగిస్తారు. ఆ సమయంలో బిల్లులు చెల్లించే వారు రశీదును వెంటనే చూపించాలి. ఇలా చూపించిన తర్వాత నగర, పట్టణ ప్రాంతాల్లో అయితే 4 గంటల్లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 12 గంటల్లోపు విద్యుత్ సౌకర్యం కల్పించాలి. ఆ విధంగా అందించలేకపోతే రోజుకు రూ.50ల చొప్పున వినియోగదారులకు పరిహారం చెల్లించాలి.
- మీటర్ రీడింగ్ సమస్యల వల్ల కూడా వినియోగదారునికి ఇబ్బందులు వస్తుంటాయి. ఒక్కోసారి విద్యుత్ వినియోగం తక్కువగా ఉన్నా ఎక్కువగా బిల్లులు వస్తుంటాయి. మీటర్లలో డిజిట్స్ వేగంగా మారుతుంటాయి. దీంతో ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది. సమస్య ఉన్నతాధికారులకు వెంటనే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి. ఈ సమస్యను నగర, పట్టణ ప్రాంతాల్లో రెండు వారాల్లో పరిష్కరించాలి. లేదంటే సదరు వినియోగదారునికి రోజుకు రూ.50ల చొప్పున పరిహారం చెల్లించాలి.
- మీటర్లు కాలిపోవడానికి వినియోగదారులు కారణమైనా, సంస్థ తప్పిదమైనా మరొకటి అమర్చుకోవాలి. దీని కోసం వినియోగదారులు రుసుం చెల్లించాలి. అలా రుసుం చెల్లించిన వారం రోజుల్లో ఏ ప్రాంతంలోనైనా సమస్య పరిష్కరించాలి. లేదంటే వినియోగదారునికి రోజుకు రూ.50 పరిహారం చెల్లించాలి.
- లైన్ బ్రేక్ డౌన్ అయితే పట్టణ ప్రాంతాల్లో 6 గంటల్లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల్లోపు సమస్య పరిష్కరించాలి. లేదంటే వినియోగదారులకు పరిహారం చెల్లించాల్సి ఉంది.

'నేను తప్పు చేశాను' పోస్టర్ల ఆవిష్కరణ

- 20న కళాక్షేత్రంలో టెలీఫిలిం ప్రదర్శన
- విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ షేక్ మాసుం బాషా



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కడప డీఎస్పీ షేక్ మాసుం బాషా తదితరులు

కడప అర్బన్ :

రద్దీగా ఉన్న రోడ్లపై ఏదైనా చిన్న ప్రమాదం జరిగినప్పుడు ఒకవైపు ప్రమాదానికి గురైన బాధితులు, మరో వైపు నిందితుడిగా మారిన యువకుడు పడే ఇబ్బందులు, భవిష్యత్తు అంధకారమయ్యే తీరును వివరిస్తూ హేమా రెడ్డి అనే యువకుడు తన స్నేహితులతో కలిసి 'నేను తప్పు చేశాను' అనే టెలీఫిలింను రూపొందించారు. ఈ టెలీఫిలింకు సంబంధించిన పోస్టర్లను కడప డీఎస్పీ షేక్ మాసుం బాషా ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత పెడదారి పడితే కలిగే నష్టాలు, ఉజ్వల భవిష్యత్తును కొందరు యువకులు తమ చేజేతులా నాశనం చేసుకుంటున్న విషయాలే ఇందులోని ఇతివృత్తమన్నారు. అలాంటి వారికి కనువిప్పు కల్గించేలా హేమారెడ్డి ఆధ్వర్యంలో టెలీఫిలింను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హేమారెడ్డి మాట్లాడుతూ ఈనెల 20న కడప కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా టెలీఫిలింను ఆవిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో సీఐలు టీవీ సత్యనారాయణ, దారెడ్డి భాస్కర్ రెడ్డి, మోహన్ ప్రసాద్, బి. రామకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

14న ఎమ్మార్పీస్ జిల్లా కార్యవర్గ సమావేశం

కడప రూరల్: ఈ నెల 14వ తేదీన కడప రాయచోటి రోడ్‌లో గల బసవతారకం లా కాలేజీలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బీసీ గంగులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య హాజరవుతారన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు తానా డిజిటలైజేషన్ కార్యక్రమానికి ప్రముఖుల రాక

రాజంపేట : రాజంపేట మన్నూరు జిల్లాపరిషత్ హైస్కూలులో ఆదివారం తానా ఆధ్వర్యంలో జరిగే డిజిటలైజేషన్ కార్యక్రమానికి ప్రముఖులు విచ్చేస్తున్నట్లు తానా అధ్యక్షుడు వేమనసతీష్ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మంత్రి పత్తిపాటిపుల్లారావు, రాయలసీమ ఐజీ ఇక్బాల్, జిల్లా ఎస్పీ అట్టాడ బాబూ జీలు వస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు.

శిల్పారామానికి బస్సు సౌకర్యం

కడప కల్చరల్ : శిల్పారామానికి వెళ్లేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించారని శిల్పారామం పాలనాధికారి ఖాదర్‌వలీ తెలిపారు. ఆదివారంతోపాటు ఇతర సెలవు దినాల్లో కడప పాత బస్టాండు నుంచి శిల్పారామానికి రెండు రూట్లలో బస్సును ఏర్పాటు చేశారన్నారు. పాత బస్టాండు నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరే బస్సు అప్సర మీదుగా అప్సర, అంబేడ్కర్ సర్కిల్, ఎల్ఐసీ, నూతన కలెక్టరేట్ మీదుగా శిల్పారామానికి చేరుకుంటుందన్నారు. మరొక బస్సు అదే సమయంలో పాత బస్టాండులో బయలుదేరి కోటిరెడ్డి సర్కిల్, ఎర్రముక్కపల్లె, నూతన కలెక్టరేట్ మీదుగా శిల్పారామానికి చేరుకుంటుందన్నారు. రాత్రి 9 గంటల వరకు ఈ బస్సులు నిరంతరాయంగా తిరుగుతాయన్నారు.పాత బస్టాండు నుంచి శిల్పారామానికి ఎక్కడ ఎక్కినా కేవలం రూ. 10 ఛార్జి వసూలు చేస్తారన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కో సం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.


సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు -ఖాళీ లేవు
రూ.50 గదులు -ఖాళీ లేవు
రూ.100 గదులు-ఖాళీ లేవు
రూ.500 గదులు-ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ - ఖాళీ లేవు
వసంతోత్సవం-ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం-ఖాళీ లేవు

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తులాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

32.3°/25.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్కైఫ్ట్




హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్



రక్తదానం చేయడం అదృష్టం

కడప కల్చరల్ : రక్తదానం చేసే అవకాశం లభించడమే అదృష్టంగా భావించాల్సి ఉందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అడ్‌హాక్ కమిటీ చైర్మన్ అలపర్తి పిచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక మట్టి పెద్దపులి వీధిలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో రెడ్‌క్రాస్, జనవికాస్ సేవా సమితి, జేకే యూత్ అసోసియేషన్ ఎంఎస్ అకాడమి తదితర యువజన సంస్థల సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పిచ్చయ్య చౌదరి వారిని అభినందించారు. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు మస్తాన్‌బాషా, రియాజ్, శివ, సంజయ్‌తోపాటు మరో 18 మంది సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జన వికాస్ సంస్థ అధ్యక్షుడు తాహర్, ఎంఎస్ అకాడమి చైర్మన్ అలీబాషా, జేకే యూత్ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ ఫయాజ్, వివిధ సంస్థల ప్రతినిధులు రాజశేఖర్, శ్రీను, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంలో యువత భాగస్వామ్యం అవసరం


రక్తదానం చేస్తున్న యువకులు

వైవీయూ : రక్తదానంలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని సువర్ణభారతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కడప డయాబెటిస్ హాస్పిటల్‌లో శనివారం ప్రపంచ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు 100మందికిపైగా రోగులకు రక్తం అవసరమవుతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యువత ముందుండి రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. జనాభాలో సగభాగం ఉన్న యువత రక్తదానం వంటి సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్లడ్ టు లివ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టుపోగుల పవన్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలు వీడాలన్నారు. మూడునెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లాను రక్తదాతల జిల్లాగా మార్చేందుకు తమవంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గురవయ్య, రోటరీక్లబ్ సభ్యుడు తాజుద్దీన్, జావిద్, మహేష్, సింధు, రాజా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం కరపత్రాలు విడుదల

కడప ఎడ్యుకేషన్ : రక్తదానంలో యువత ముందుండాలని టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ జీవిత సభ్యులు అబ్దుల్ రాయల్ కరీముల్లా తయారు చేసిన 'యువత రక్తదానం చేయండి–ప్రాణ దాతలు కండి' అనే కరపత్రాలను లక్ష్మిరెడ్డి తమ కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయికృష్ణ స్కూల్లో ఉట్టి కొడుతున్న దృశ్యం


లిటిల్‌ఫ్లవర్ స్కూల్లో రాధాకృష్ణుడి వేషధారణతో ఉన్న చిన్నారులతో పాఠశాల చైర్మన్, డైరెక్టర్లు


గురుకుల పాఠశాలలో ఉట్టి కొడుతున్న విద్యార్థులు


ఘనంగా ముందస్తు
కృష్ణాష్టమి వేడుకలు


రవీంద్రభారతి పాఠశాలలో ఉట్టి కొడుతున్న దృశ్యం

కడప ఎడ్యుకేషన్ :

కడప నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు గుర్తుచేస్తూ ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు చిన్ని కృష్ణుడి, గోపికల, యశోదమ్మ వేషధారణలతో అలరించారు. అనంతరం ఉపాధ్యాయులు శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. నగరంలోని హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో, నాగార్జున మోడల్, బచ్‌పన్ స్కూల్స్‌లో, గురుకుల విద్యాపీఠం, ఎన్‌జీఓ కాలనీలోని రవీంద్ర భారతి, శ్రీసాయికృష్ణ స్కూళ్లల్లో ఈ వేడకలను నిర్వహించారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ చైర్మన్ చంద్రమౌళీశ్వరరెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, గురుకుల పాఠశాల అధినేత వీర కుమారి, నాగార్జున మోడల్ స్కూల్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి, రవీంద్రభారతి హెచ్ఎం ప్రియగోపాల్, శ్రీసాయికృష్ణ హైస్కూల్ వ్యవస్థాపకులు ఆదినారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ సుశీల తదితరలు విద్యార్థులకు వారి తల్లిండ్రులకు ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలను తెలిపారు.


నాగార్జున మోడల్ స్కూల్లో రాధాకృష్ణ వేషధారణలో చిన్నారులు

16నుంచి విజయవాడలో దీక్షలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుంకర రవి

కడప వైఎస్ఆర్‌సర్కిల్ : జీఓనంబర్ 279ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16నుంచి విజయవాడలో నిర్వహిస్తున్న దీక్షలను కార్మికులు విజయవంతం చేయాలని రాయలసీమ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర రవి కోరారు. నగరంలోని ఆర్‌సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఓనంబర్ 279తో కార్మికుల శాతం తగ్గించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని, రెండేళ్లుగా కార్మికులు పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో రెండు కార్పొరేషన్లు, 22 మున్సిపాలిటీలను కేవలం 230 ఏజెన్సీలకు అప్పగించడం ద్వారా వారు కార్మికులను తొలగించేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కేవలం రాజధాని అమరావతికి చెందిన ఓ మంత్రి తన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ జీఓను తీసుకరావడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ జీఓ అమలులో ఉన్న బెంగళూరు, చెన్నై నగరాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీయూ నాయకులు కిరణ్, శ్రీరామ్, శివ పాల్గొన్నారు.

నంద్యాలలో వైఎస్సార్‌సీపీదే గెలుపు

• మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డితో మాట్లాడుతున్న ఎంపీపీ, తదితరులు

వేంపల్లె : నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు అండ్ కో టీం ఎన్ని కుయుక్తులు పన్నినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి తీరుతారని గుంటూరు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన వేంపల్లె మండలాధ్యక్షుడు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డిని తన ఇంటికి వెళ్లి కలిశారు. ఆయనతోపాటు యువజన విభాగం కన్వీనర్ వేణు, జగన్ సేవా సమితి అధ్యక్షుడు ఆర్.శ్రీను, ఆదినారాయణరెడ్డి తదితరులు ఆయన వెంట వెళ్లారు. ఎంపీపీ రవికుమార్‌రెడ్డి కుమార్తె సాయి రజిత వివాహం ఈనెల 16వ తేదీన ఉండగా.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ముందుగానే వచ్చి కలిసి వెళ్లారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల ఉప ఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నానా తంటాలు పడుతోందన్నారు. వక్ర మార్గాలను అన్వేషిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకోవాలని చూస్తోందన్నారు. టీడీపీకి ఓటు వేయకపోతే పింఛన్లతోపాటు ఏ ప్రభుత్వ పథకాలను అందించమని బహిరంగంగానే వారు బెదిరింపులకు దిగుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ నిర్వహించడంతోపాటు ఇక్కడ మూడు రోజులు రోడ్‌షో నిర్వహించడంతో చంద్రబాబుకు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. ఆ జనాదరణ చూసి ఓర్వలేక వైఎస్ జగన్‌పై అవాకులు.. చవాకులు పేలుస్తున్నారని చెప్పారు. అది వారికి మొదటినుంచి అలవాటేనన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రచారానికి మనుషుల్లేక డబ్బులు ఇచ్చి ప్రచారానికి తిప్పుకొనే దుస్థితి నెలకొందని విమర్శించారు. అంతేకాకుండా డీఆర్డీఏ అధికారులను కూడా నంద్యాలకు పిలిపించుకొని మహిళా సంఘాలపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా సాక్ష్యాధారాలతో అందజేశామన్నారు. చంద్రబాబు ఎన్ని బృందాలు ఏర్పాటు చేసుకున్నా.. ఎన్ని వక్రమార్గాలు వెతుక్కున్నా.. ఎంత ప్రలోభ పెట్టినా.. ఓటర్లు చాలా తెలివైనవారని.. నిజాయితీకి ఓటు వేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వేంపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు మణిగోపాల్‌రెడ్డి, ఆది తదితరులు పాల్గొన్నారు.

అడవే ఆధారం..!

- 40 ఏళ్ల నుంచి అడవిలోనే ఉంటున్న కుటుంబం
- అక్కడే పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న వైనం
- కనీస వసతులు లేకున్నా పట్టించుకోని పాలకులు

వారు అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్నారు. అక్కడ లభించే బావి నీరే వారికి స్వచ్ఛ జలం.. వారికి గ్యాస్ స్టవ్‌లు.. విద్యుత్ దీపాలు లేవు. అడవిలో దొరికే కలపతోనే వంట చేసుకుంటున్నారు.. బుడ్డి దీపపు వెలుగులోనే బతుకు దారిని వెతుక్కుంటున్నారు. 40 ఏళ్లుగా చెట్లు..పుట్టలు.. జంతువుల మధ్య జీవనం సాగిస్తున్న ఓ కుటుంబం కథ ఇది.



గౌస్‌ఖాన్ కుటుంబ సభ్యులు నివాసం ఉన్న ఇల్లు

గాలివీడు :

అమ్మో అడవి అంటారు ప్రజలు, ఈ దట్టమైన అటవీ ప్రాంతంలో సాధారణంగా పగలు లేక రాత్రి సమయంలో ఉండాలన్నా, జీవించాలన్నా, సంచరించాలన్నా ప్రజలకు భయమే. అడవి జంతువులు , విషపురుగులతో భయపడుతారు. కానీ అడవినే నమ్ముకొని జీవిస్తున్నామని అంటున్నారూ గాలివీడు మండలం గుండ్లచెరువు గ్రామం బురుజుపల్లె –1కు చెందిన పఠాన్ గౌస్‌ఖాన్ కుటుంబ సభ్యులు గత 40 ఏళ్లుగా అడవిలోనే ఉంటున్నారు. అప్పట్లో వీరి పూర్వీకుల పేరుతో ప్రభుత్వం 8 ఎకరాల పొలాన్ని దట్టమైన అటవీ ప్రాంతంలో కేటాయించింది. తరతరాలుగా ఆ భూమినే నమ్ముకుని బతుకీడుస్తున్నారు. ప్రస్తుతం పఠాన్ గౌస్‌ఖాన్, రఫీవున్‌బీ దంపతులు ఈ భూమిపైనే ఆధారపడి అడవిలో చిన్న పాటి గుడిసెను వేసుకొని, భూమిలో బావిని తవ్వుకొని, ఆయిల్ ఇంజన్, కవెళ్లు, గుడాళ్ల ద్వారా నీటిని పంటలకు అందిస్తున్నారు. అదే నీటిని తాగేందుకు, వంటకు ఉపయోగించుకుంటున్నారు. ఆ నీటి వల్ల తమకు ఎలాంటి జబ్బులు రావని, విద్యుత్ సౌకర్యం లేకున్నా బుడ్డి వెలుగులోనే ఉంటున్నామని వారు చెబుతున్నారు. అడవిలో తమకు ఎంతో ప్రశాంతంగా ఉందంటున్నారు. తమకున్న 8 ఎకరాలలో మామిడి, అల్లనేరేడు, జామ, సపోట వంటి పంటలను సాగుచేసుకొని జీవిస్తున్నారు.

ఎక్కడికెళ్లినా సాయంత్రానికి అడవికి చేరాల్సిందే

ఎక్కడికైనా, ఇతర ఊర్లకు, బంధువుల ఇళ్లకు, పలు కార్యక్రమాలకు వెళ్లినప్పటికీ సాయంత్రానికంతా అడవిలోని గూటికి చేరాల్సిందే. వీరికి ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. మగ పిల్లలను చదివించుకున్నారు. ప్రస్తుతం వారు కూడా తల్లిదండ్రుల చెంతనే ఉన్నారు. ఆడ పిల్లలకు వివాహాలు జరిపించారు.

అడవిలో నుంచి ప్రధాన రోడ్డుకు చేరాలంటే మూడు కిలోమీటర్లు దూరం

గాలివీడు–కోనంపేట ప్రధాన రహదారికి అడవిలో నుంచి రావాలంటే దట్టమైన అడవిలో నుంచి మూడు కిలోమీటర్లు నడవాల్సిఉంది. సమీపంలో బురుజుపల్లె ఊరు ఉంది. ఈ ఊరిలో ప్రాథమిక పాఠశాల ఉంది. ఈ పాఠశాలకు తమ పిల్లలను అడవినుంచే వీపుపైన మోసుకుంటూ తీసుకొచ్చి చదివించుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, ఆ తర్వాత రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల సహకారంతో తారు రోడ్డు వేశారు. 1994లో విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొని డబ్బులు కట్టినా ఇంత వరకు అధికారులు అటువైపు చూడలేదు. అధికారుల చుట్టూ తిరగలేక.. అడవిని వదలి వెళ్లలేక ఇక్కడే ఉంటున్నామని పఠాన్ గౌస్‌ఖాన్ తెలిపారు.



పఠాన్ గౌస్‌ఖాన్ కుటుంబ సభ్యులు



ఈ వ్యవసాయబావిలోని నీరే వీరికి తాగునీరు

ఏసీబీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

రూ. 1.50 కోట్ల నిధులతో భవన సముదాయానికి శ్రీకారం

కడప అర్బన్ : అవినీతి నిరోధక శాఖ కార్యాలయం భవన సముదాయాన్ని నిర్మించేందుకు శనివారం పాత రిమ్స్‌లోని 11 సెంట్ల విస్తీర్ణంలో సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. పోలీసు గృహ నిర్మాణ సంస్థ పర్యవేక్షణలో రూ. 1.50 కోట్లతో ఏసీబీ కార్యాలయం భవన సముదాయాన్ని నిర్మించనున్నారు. ఈ పూజలో ఏసీబీ డీఎస్పీ నాగరాజు, సీఐలు రామచంద్ర, సుధాకర్ రెడ్డిలతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏసీబీ కార్యాలయ భూమి పూజలో పాల్గొన్న డీఎస్పీ నాగరాజు, సిబ్బంది

లక్ష్య సాధనే ధ్యేయం కావాలి



సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న మమత

కడప కల్చరల్ : యువత లక్ష్య సాధనే ప్రధాన ధ్యేయంగా భావించాలని స్టెప్ సీఈఓ మమత అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పరస్కరించుకుని శనివారం భారత్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు యూత్ ర్యాలీ, డిబేట్, వక్తృత్వం, ఇతర సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రధాన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాంతి సహనాలే ఆయుధాలుగా ముందడుగు వేసి అనుకున్నది సాధించాలని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, టీ షర్టులు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది రమణ మోహన్, రాజేంద్రబాబు, అయ్యవారు, శివప్రసాద్‌రెడ్డి, ఐసీడీఎస్ ప్రతినిధులు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

రిమ్స్‌లో అదనంగా కాన్పుల వార్డు ప్రారంభం

కడప అర్బన్ : కడప రిమ్స్ ఆవరణంలో ఐపీ విభాగంలో కాన్పుల విభాగంలో కాన్పులకు వస్తున్న వారి సంఖ్య పెరిగింది. దీంతో ఆర్ఎంఓ డాక్టర్ జంగం వెంకట శివ రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాజేటి శశిధర్, సూపరింటెండెంట్ డాక్టర్ టి. గిరిధర్‌లతో సంప్రదించి ఐపీ విభాగంలో డయాలసిస్ వార్డుకు ఎదురుగా ఉన్న వార్డులో 23 పడకలను ఏర్పాటు చేశారు. ఈ వార్డును రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. గిరిధర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జంగం వెంకట శివ, గైనకాలజీ హెచ్ఓడి డాక్టర్ లక్ష్మి సుశీల, డాక్టర్ కేశవ్ చంద్ర, డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించండి

• ఏపీ అర్బన్ గ్రీనరీ డెవలప్‌మెంట్ ఎండీ నరాల చంద్రమోహన్‌రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్: పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఏపీ అర్బన్ గ్రీనరీ డెవలప్‌మెంట్ ఎండీ నరాల చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు పట్టణంలోని పలు ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. మున్సిపల్ గాంధీ పార్కులో కొత్తగా ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను పరిశీలించి, పార్కులో పచ్చదనం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలను డీఏ రాజేష్, ఏఈ అబీద్ హుసేన్‌లకు సూచించారు. మదూరు కాలువ వెంబడి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమై అర్బన్ గ్రీనరీ డెవలప్‌మెంట్ నుంచి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే మూడో కాలనీ, శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డుల్లోని డివైడర్లను పరిశీలించారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానాన్ని పరిశీలించి విజయవాడలో కూడా ఇంతటి క్రీడా మైదానం లేదని, చక్కగా మైదానం ఉందని చెప్పారు. కార్యక్రమంలో టీపీఓ శివగురుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న ఏపీ అర్బన్ గ్రీనరీ డెవలప్‌మెంట్ ఎండీ

16 నుంచి కరువుపై సీపీఐ ఆందోళనలు



మాట్లాడుతున్న ఏపీరైతు సంఘం నాయకులు

కడప వైఎస్సార్ సర్కిల్ : జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై ఈ నెల 16 నుంచి ఆందోళనలు చేపడుతున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.చంద్ర పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఓబులేశు, నాయకులు కరువు మండలాల్లో పర్యటిస్తారన్నారు. రాష్ట్రంలో 670 మండలాలకుగాను 109 మండలాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో తగినంత వర్షపాతం నమోదు కాలేదన్నారు. జిల్లాలో 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబురైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే వ్యవసాయ రుణాలపై కమిటీలు ఏర్పాటు చేసి చివరకు రూ. లక్ష మాత్రమే మాఫీ చేయవచ్చని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇందులో కూడా లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేయడం తప్ప వారిని ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో కరువు పరిస్థితులను పరిశీలిస్తామన్నారు. 18న రుణమాఫీ అమలు, కరువుమండలాల ప్రకటన కోసం కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు వెంకట రమణ, శివశంకర్ రెడ్డి, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



కలెక్టర్‌కు విన తిపత్రం ఇస్తున్న ఐటా నాయకులు

కడప ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో ఉర్దూ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని జిల్లా కలెక్టర్‌కు ఐటా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్(ఐటా) జిల్లా అధ్యక్షులు షాకీర్‌హుస్సేన్, జిల్లా కార్యదర్శి నజీర్‌బాష, రాష్ట్రసభ్యులు ఫీయాజుర్ రెహమాన్ మాట్లాడుతూ జీఓ నంబర్ 32, రూల్ నంబర్ 2, సబ్‌రూల్4 ప్రకారం ఉర్దూ ఉన్నత పాఠశాలలకు ఉర్దూ తెలిసిన ప్రధానోపాధ్యాయులను మాత్రమే బదిలీ చేయాలన్నారు. దీని గురించి అధికారులకు తెలిపినా ఉర్దూ తెలియనివారిని బదిలీ చేశారన్నారు. ఎస్‌టీజీ ఉర్దూ బదిలీల్లో ప్రకటించిన ఖాళీలకు విరుద్ధంగా బదిలీలు చేపట్టిన 10 నిమిషాల తర్వాత 17 ఖాళీలను బ్లాక్ చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీంతో సీనియర్లు, బార్యభర్తల క్యాటగిరి టీచర్లకు సరైన స్థానాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం గురించి అన్ని యూనియన్లు అడిగినప్పటికి డీఈఓ స్పందించలేదన్నారు. దీనిపై న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నగర ఐటా అధ్యక్షులు అబ్బాస్, రాజంపేట అధ్యక్షులు ఫకృద్దీన్, వెంపల్లి మండల కార్యదర్శి అహమ్మద్‌అలీ ఉన్నారు.

సీమ వాసిగా గర్వపడుతున్నా



రాజంపేట:

రాయలసీమ వాసిగా తనకు తానా అధ్యక్షపదవి దక్కడం ఇదే తొలిసారి అని వేమనసతీష్ అన్నారు. శనివారం రాత్రి స్థానికరోడ్లు భవనాల అతిథి గృహంలో సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని వివరించారు.

ప్ర: తానాలో ఎన్నేళ్లు సేవలందించారు.?

జవాబు: తానాలో గత 15 ఏళ్లుగా వివిధ హోదాల్లో సేవలందించా ను. అమెరికాలో తానా అధ్యక్షుడు కావాలనేది ఒక డ్రీమ్ అన్నారు.

ప్ర: తానా అధ్యక్షపదవి కోస్తా ఏరియాకు చెందిన ప్రముఖులు చేపట్టారు. ఇప్పుడు సీమకు దక్కడంపై మీ అభిప్రాయం?

జ: ఈ పదవిలో అధికంగా కోస్తా ప్రాంతానికి చెందిన వారు పనిచేశారు. అయితే తొలిసారిగా రాయలసీమకు చెందిన నాకు రావడం పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నా. గర్వపడుతున్నా.

ప్ర: ఎటువంటి సేవలు..సంక్షేమం చేపట్టాలనుకున్నారు?

జ: అమెరికాలో తెలుగువారు నివసిస్తు న్న ప్రాంతంలో విద్య, వైద్య సేవలందించేందుకు తానా ముందడుగువేస్తోంది.

ప్ర: తానా పుట్టుపురోత్వరాలు ఏమిటి?

జ: 1977లో తానా ఆవిర్భావించింది. 40 సంవత్సరాలుగా తెలుగువారికి సేవలందిస్తోంది. 40వేల మిలియన్ల తెలుగువారు సభ్యులుగా ఉన్నారు.

ప్ర: అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ఎలా ఫీల్ అవుతున్నారు?

జ: ప్రపంచంలో గుర్తింపుపొందిన సంస్థకు అధ్యక్షునిగా పనిచేసే అవకాశం రావడం అరుదైన అవకాశంగా భావిస్తున్నాను. తనపై పెట్టిన గురుతరబాధ్యతను తప్పకుండా నెరవేర్చేందుకు పాటుపడతాను.

సాక్షి ఇంటర్వ్యూ

ప్ర: ఇటీవల అమెరికాలో తెలుగువారిపై దాడి సంఘటనలు, బోగస్ యూనివర్సిటీలతో విద్యార్థులు మోసపోవడం లాంటి సంఘటనలపై తానా ఏ విధంగా స్పందించింది?

జ: తెలుగువారిపై దా డిని తీవ్రంగా ఖండిస్తూ, అమెరికా, భారత రాయబారి కార్యాలయాల అధికారులతో ఎప్పటికప్పుడు భేటి కావడం, సమస్యపరిష్కారానికి కృషిచేసింది. అలాగే బోగస్‌యూనవర్సిటీలతో నష్టపోయిన విద్యార్థులకు అండగా నిలబడి ఆదుకుంది.

ప్ర: తెలుగుభాష అభివృద్ధికి ఏవిధంగా పాటుపడతారు?

జ: ఇప్పటికే తెలుగుభాషాభివృద్ధికి నిరంకృషి చేస్తా.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోను, అమెరికాలోనూ రూ.50 కోట్ల నిధులు తానా వ్యయం చేసింది. బళ్లారి, వడమాలపేటల్లో స్కూల్స్‌ను ఏర్పాటుచేసింది. మనబడి కార్యక్రమాన్ని తీసుకొస్తోంది.

ప్ర: తానా రైతు కోసం ఏమీ చేయబోతోంది.

జ: రైతు కోసం కార్యక్రమంలో భాగంగా వచ్చే డిసెంబరు నాటికి 5వేల కిట్లను అందచేయనున్నారు. ఇందులో రైతులకు అవసరమైన సామగ్రి ఉంటాయి

ప్ర: అమెరికాలో ఉద్యోగం చేస్తూనే తానా ద్వారా సేవలందించారా?

జ: ఉద్యోగం చేసేందుకు వెళ్లి, అక్కడే ఎంబీఏ చదివా. ఇప్పుడు వ్యాపారం చేస్తూనే, సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నా.

ప్ర: మీ సొంతప్రాంతానికి ఎటువంటి సేవలు అందించాలనుకుంటున్నారు?

జ: రాజంపేట, రైల్వేకోడూరు ప్రాం తాల్లో విద్య, వైద్యపరంగా సేవాక్రమాలను తానా ద్వారా చేపడుతున్నాం. మన్నూరు హైస్కూలులో డిజిటైలేజషన్ పాఠాలు బోధించేందుకు కంప్యూటర్ పరికరాలు అందజేశా.

ఫ్యామిలీ...

వేమనసతీష్ స్వగ్రామం బొమ్మవరం టీకమ్మపల్లె. తండ్రి రామకృష్ణయ్య, తల్లి గిరిజాకుమారి, సోదరీమణులు చంద్రిక, రాధిక, భార్య నీలిమ, పిల్లలు హన్సిక్, అంబిక.

ఉక్కు పరిశ్రమ నిర్మించాలి



దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న మైసూరా

కడప వైఎస్ఆర్ సర్కిల్ : విభజన చట్టంలో తెలిపిన విధంగా జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని మాజీ మంత్రి ఎంవీ మైసూరా రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ కోటి రెడ్డి సర్కిల్‌లో ఆర్‌సీపీ చేస్తున్న వంద రోజుల దీక్ష 37వ రోజుకు చేరింది. దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో పేర్కొన్నా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దీని గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిచాంలంటే మోదీ దయదాక్షిణ్యాల మీద మాత్రమే ఆధారపడి ఉందన్నారు. ప్రధాని మోదీ విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకుండా విదేశీ పర్యటనలు చేస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. ఆర్‌సీపీ నాయకులు స్వాతి, సుప్రియ. సుబ్బమ్మ, జ్యోతి, మేరి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే విజయం మీవెంటే



మాట్లాడుతున్న కొమ్మా జనార్దన్‌రెడ్డి

చెన్నూరు : ఇష్టపడి చదవితే మీ వెంటే విజయం ఉంటుందని గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల డైరక్టర్ కొమ్మా జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగర శివార్లలోని కళాశాలలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డేని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ఎంతో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భోధిస్తున్నారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. కళాశాల డైరక్టర్ ఆఫ్ అకాడమిక్స్ రామసుబ్బమ్మ మాట్లాడుతూ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్, సి ల్యాంగ్వేజిపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ఆటపాటలు, నృత్యాలు అలరించాయి. వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ క్రీడాపాఠశాల ప్రవేశ ఫలితాలు విడుదల



టి. పావని



ఎన్. గాయత్రి




మాధవ

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని వైఎస్ఆర్ క్రీడాపాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల జాబితాను శనివారం శాప్ ఉన్నతాధికారులు వెబ్‌సైట్‌లో ఉంచారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జూన్ 27–30 తేదీల్లో నిర్వహించిన ఈ ఎంపికల్లో వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ జిల్లా నుంచి ఆరుగురు వెళ్లగా అందరూ ఎంపిక కావడం గమనార్హం. వీరితో పాటు బాలికల విభాగం ప్రథమ, ద్వితీయస్థానాలు సైతం జిల్లా వాసులకే లభించాయి.

బాలుర విభాగం: సి. రవి (కర్నూలు), కె.మల్లికార్జున (కర్నూలు), టి.నాగరాజు (కర్నూలు), జి.భాస్కర్ (చిత్తూరు), సగినాల మహమ్మద్ (కడప), సి.మల్లికార్జున (కర్నూలు), సుందరి మాధవ (కడప), దూదేకుల సాయిగంధం మహర్షి (కర్నూలు), వై.రామకృష్ణ (కర్నూలు), కె.వర్షనాథ్‌నాయుడు (కృష్ణా), సింహాచలం రంగపల్లి (విశాఖ), ఎ.అరవింద్ (కర్నూలు), వి.చంద్రశేఖర్ (విశాఖ), ఎరుకుల శశాంక్ (కడప), ఎ.కూర్మనాథ్ (విశాఖ), ఎ.దినేష్ (చిత్తూరు), డి.హరిశంకర్ (అనంతపురం), ఎ.వీరనాగప్ప (కర్నూలు), వి.బస్వరాజు (కర్నూలు), బాయనారోయిన సుదర్శన (కడప). స్టాండ్‌బై : జె.బాలయ్య (కర్నూలు), ఎస్.వెంకటాద్రినాయుడు (గుంటూరు), టి.నవీన్ (విశాఖ), బి.రాముడు (విశాఖ), కె.యశ్వంత్‌అంకమ్మస్వామి (ప్రకాశం).

బాలికల విభాగం: టి. పావని (కడప), నిమ్మకాయల గాయత్రి (కడప), కె.తులసి (విశాఖ), బి.సంధ్య (విశాఖ), ఎల్.శృతి (నెల్లూరు), జె.కుమినిది దేవి (ప్రకాశం), ఎస్.హేమశ్రీ (విశాఖ), వి.రెడ్డిహేమలత (విశాఖ), ఎస్.రిచిత (విశాఖ), జి.అనిత (చిత్తూరు), డి.దేవి (అనంతపురం), వై.గంగాభవాని (ప్రకాశం), టి.అరుణ (విశాఖ), జి.శ్రీలక్ష్మి (విశాఖ), ఎస్.ధరణి (చిత్తూరు), ఎస్.భానుశ్రీ (ప్రకాశం), బి.మనెమ్మ (నెల్లూరు), బి.రాఘవ ప్రసన్న (అనంతపురం), కె.అనురాధ (విశాఖ), బి.కోమలి (విశాఖ).

స్టాండ్‌బై: బి.లాస్యప్రియ (శ్రీకాకుళం), వై.సాత్విక (శ్రీకాకుళం), భాగ్య వెలూరు (నెల్లూరు), కె.స్వాతి (చిత్తూరు), ఎ.గౌతమి (విజయనగరం).



అండాలను తయారు చేసేవాడిని




ప్రొద్దుటూరు: నేను యుక్త వయసులో ఉన్నప్పుడు ప్రతి ఇంటా పెళ్లి పందిరి వద్ద శుభ సూచికంగా రెండు వైపులా కుండలు పెట్టే వారు. ఓ వైపు ఐదు కుండలు, మరో వైపు ఐదు కుండలను ఒక దానిపై మరొకటి పెట్టే వారు. వీటిని అవని కుండలు అంటారు. కుండల్లోనే వంటకాలను తయారు చేసే వారు. పెద్ద అండాలను కూడా మట్టితో తయారు చేసి ఇచ్చాను. ప్రత్యేంగా పరమాన్నం కోసం వీటిని తయారు చేసే వాడిని. నైవేద్యం మొదలు అన్ని వంటకాలను ఈ కుండల్లోనే చేస్తారు. నేడు కుండలు కనుమరుగయ్యాయి. *- కంభం వేమయ్య,* కుమ్మరి, కుమ్మరికొట్టాల, ప్రొద్దుటూరు.



ఎడ్ల బండ్లకు లాంతర్లు కట్టుకుని వెళ్లాం

ప్రొద్దుటూరు: మా స్వగ్రామం దువ్వూరు మండలంలోని చల్లబసాయపల్లె. నేను 1952లో జన్మించాను. 1975 జూన్ 26న యల్లంపల్లెకు చెందిన నారాయణమ్మతో అల్లాడుపల్లెలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వివాహం జరిగింది. నాన్న చిన్న నారాయణరెడ్డి, పెద్దనాన్న పెద్ద నారాయణరెడ్డి గ్రామ మున్సబులుగా పని చేశారు. మాది ఉమ్మడి కుటుంబం. ఈ కారణంగా 16 గ్రామాల పరిధిలో బంధువులను, చుట్టుపక్కల వారిని పెళ్లికి ఆహ్వానించాం. దీంతో ఊరంతా సందడిగా కనిపించింది. నేటిలాగా చలువ పందిళ్లు కాకుండా తడికెలతో పందిరి వేసి టెంకాయపట్టలు కట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి వివాహానికి వచ్చారు. రెండు రోజులు ముందు నుంచి ఇంటిలో బంధువుల సందడి నెలకొంది. నెల రోజుల ముందు నుంచి ఇంటిలో సందడిగా ఉండేది. గ్రామంలోని రామాలయంలో సీతారామచంద్రులకు పూజలు చేసిన అనంతరం గ్రామ సరిహద్దు వరకు నన్ను ఊరేగించారు. అక్కడి నుంచి 10 ఎడ్ల బండ్లలో లాంతర్లు కట్టుకుని అల్లాడుపల్లెలోని కల్యాణ మండపానికి వెళ్లాం. ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించారు.

- డాక్టర్ మూలె రామమునిరెడ్డి, విశ్రాంత తెలుగు పండితుడు, ప్రొద్దుటూరు



విశ్రాంత ఉపాధ్యాయుడు రామమునిరెడ్డి పెళ్లి నాటి ఫోటో



అబ్బినేని హనుమంతునాయుడు ఇంట్లో ఉన్న పాయసం చేసే రాగి అండ




శుభలేఖ భద్ర పరుచుకున్నా..

ఖాజీపేట: 1960లో కొటింగురువాయపల్లెకు చెందిన ఇరగంరెడ్డి మునిరెడ్డి కుమార్తె వివాహానికి సంభందించిన పెండ్లి పత్రికను మేనల్లుడు ప్రతాప్‌రెడ్డి ఎంతో జాగ్రత్తగా భద్రపరిచారు. అలనాటి వివాహాలకు గుర్తుగా దాచి పెట్టినట్లు ఆయన తెలిపారు.



పల్లకీలో ఊరేగింపు

ఖాజీపేట: ఆనాడు వధూవరులను పల్లకీలో ఊరేగింపు చేసే సంప్రదాయం ఉండేది. ఖాజీపేట మండలంలో తాతా నరసింహులు, లక్ష్మీదేవమ్మ వివాహం 1955లో జరిగింది. వారిని పల్లకీపై కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించారు. 1980లో సుంకు నాగభూషణం, నాగమణి వివాహం ఘనంగా నిర్వహించారు. వారిని పల్లకీలో ఊరేగింపు చేశారు.



ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగిన ఇ
విషయంలో ఎప్పుడు, ఎక్కడ, ఎ
స్వర్గంలో నిశ్చయించబడుతాం
పెద్దలు.. అలాంటి వివాహాని
నేందుకు తమ శక్తి మేరకు
తున్న కొద్దీ పెళ్లి కళ త
ఉండేది... నేడు వారి
అప్పుడు అన్నదమ్ము
సికట్టుగా పనులు
పని వారు,
వస్తోంది... ఖ
క్రమేణ అన

పెళ్లంటే..

పందిళ్లు.. సం

నాడు ఊరంతా పండగ • నేడు ఆ ఇంట్లో సందడి

కడప కల్చరల్ :

పెళ్లంటే కేవలం రెండు కుటుంబాలు.. రెండు గ్రామాలకే కాదు.. చుట్టూ పదహారు ఊళ్లకు పెద్ద పండుగ లాంటిది. పాతతరం వారిని నిన్నటి వారి వివాహాల గురించి కదిపితే ముసి ముసి నవ్వులతో తీపి జ్ఞాపకాలలోకి జారిపోతారు. నాటి మధురమైన సంఘటనలను తలచుకుని మైమరిచిపోతారు. ప్రస్తుతం జరుగుతున్న పెళ్లిళ్ల గురించి చెప్పమంటే చేదు మందు తాగిన వారిలా ముఖం అదోలా పెడుతారు. 'ఇప్పటివన్నీ ప్లాస్టిక్ పెళ్లిళ్లు. వీటిలో ఆప్యాయత, ఆత్మీయతలు కనిపించడం లేదు' అంటూ ఈసడించుకుంటున్నారు. నాడు చలువ పందిళ్లు, మామిడి, కొబ్బరి పిలకల అలంకరణ.. నేడు షామియానాలు, సీరియల్ సెట్లు. నాడు ఆత్మీయులే వంటల వారుగా నడుం బిగించేవారు. అనురాగం రంగరించి కొసరి వడ్డించే వారు. నేడు కేటరింగ్ బాయిస్ వద్ద ప్లేటు చాచక తప్పడం లేదు. నాడు మనసును తాకే మంగళ వాయిద్యాలు. నేడు దడదడ లాడించే బ్యాండు మేళాలు.. ఇదీ నిన్నటి, నేటి పెళ్లి సందడి. అంతే కాదు నలుగు పెట్టడం, వక్క పెట్టడం, మేనమామ సాంగ్యాలు చేయడం, మంగళ స్నానాలు, బాసికాల అలంకరణ, బుగ్గన చుక్క, అరుంధతి నక్షత్ర దర్శనం ఇదీ నాటి పెళ్లి సంప్రదాయం. మొత్తం పది రోజుల పాటు రోజూ ఓ సంప్రదాయం

ఇప్పుడంతా బఫే

ఇప్పుడు వివాహాల విందు పూర్తిగా కేటరింగ్ అదుపులో ఉంటోంది. పెళ్లికి వచ్చిన వారు నేరుగా వేదికపైకి వెళ్లి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అటునుంచి అటే డైనింగ్ హాలుకు వెళుతున్నారు. అట్ట బొచ్చెలు (పేపర్‌ప్లేట్లు) దక్కించుకుని భోజనం కోసం క్యూలైన్‌లో నిలబడాల్సి వస్తోంది. మనవంతు రాగానే వడ్డించే కుర్రాడి ముందు ప్లేటు చాచాలి. స్వీటు, కలర్‌రైస్, మామూలు రైస్, పప్పు, సాంబారు తదితరాలు దక్కిన వరకు వారి విదిలింపులతోపాటు చేజిక్కించుకోవాలి. వడియాలు, బీడాలు, అరటిపండ్లు, ఐస్‌క్రీమ్, వగైరాలు ఆ పక్కనే ఉంటాయి. దానికి క్యూ పెద్దగానే ఉంటుంది. మారు అన్నం కావాలంటే తోపులాట తప్పదు. క్యూలో నిలబడలేని వారు, ఆత్మాభిమానం కాస్త ఎక్కువ గలవారు భోజనాలు చేయకుండానే వెళ్లిపోతున్నారు.



...ద్దరిని ఒక్కటి చేసేది పెళ్లి... అది ఎవరి ...లా జరుగుతుందో తెలియదు.. గనుకనే (పెళ్లిళ్లు ...ు) మ్యారెజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అన్నారు ...్న దాదాపు అందరూ ఘనంగా నిర్వహించుకు ...ప్రయత్నం చేస్తారు... అయితే కాలం మారు ...ప్పుతోంది... గతంలో ఊరంతా సందడి ...ంట్లో మాత్రమే హడావుడి ఉంటోంది... ...్మల పిల్లలు, బంధువులు, మిత్రులు కల ... పూర్తి చేసే వారు... ఇప్పుడు అంతా ...క్యాటరింగ్‌పై ఆధార పడాల్సి ...ర్చు తడిసి మోపెడవుతోంది... ...ురాగం, ఆత్మీయత కరువ వుతోంది.



...దళ్లు

పెళ్లి వ్యయం లక్ష రూపాయలకుపై మాటే..

సింహాద్రిపురం: మాది అనంతపురం జిల్లా పుట్లూరు మండలం గరుగుచింతలపల్లె స్వగ్రామం. నా కుమారుడు శివశంకర్ పెళ్లి నిడివెల్లలో ఇటీవల జరిపించా. లక్ష రూపాయలకు పైగా వ్యయమైంది. కల్యాణ మండపం అద్దె, బ్యాండు మేళాలు, ఫొటోగ్రఫీ, క్యాటరింగ్, ఫ్లెక్సీలు, డెకరేషన్ రవాణాకు వ్యయమైంది. 30 ఏళ్ల క్రితం నా వివాహానికి రూ.15 వేలలోపే అయింది.

- ఓబుళపతి(పెళ్లి కుమారుడు తండ్రి), పుట్లూరు



ఆకాశమంత పందిరి

కడప కార్పొరేషన్: ఆకాశమంత పందిరి వేసి, భూదేవి అంత చాప వేసి పెళ్లి చేశారని జానపద కథల్లో విన్నాం. ఇటీవలి కాలంలో ఆ స్థాయిలో పెళ్లి చేసుకోవాలన్న ఉత్సుకత చాలా మందిలో పెరిగింది. కొన్ని పెళ్లిళ్లు అత్యంత సాధారణంగా ఒక పూటలో ముగించేస్తున్నారు కూడా. వివాహం వైభవోపేతంగా జరగడానికి అత్యంత ఖరీదైన, సకల సౌకర్యాలు ఉన్న కల్యాణ మండపాలను ఎన్నుకుంటున్నారు. జిల్లాలో ప్రధాన వ్యాపార కేంద్రాలైన కడప, ప్రొద్దుటూరులో ఖరీదైన కల్యాణ మండపాలతోపాటు, దిగువ, మధ్య తరగతి ప్రజలకు అనువైన కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. కడప శివార్లలోని మేడా కన్వెన్షన్ సెంటర్, శ్రీ శ్రీనివాస గార్డెన్, శ్రీ రాజరాజేశ్వరి, ఆదిత్య కల్యాణ మండపాలు, ప్రొద్దుటూరు బైపాస్‌లో ఉన్న శ్రీదేవి కల్యాణ మండపాలు ఖరీదైనవిగా గుర్తింపు పొందాయి. మేడా కన్వెన్షన్ సెంటర్‌లో ఒక వివాహానికి సుమారుగా రూ.1.80 లక్షల బాడుగ ఉంది. శ్రీ శ్రీనివాసలో రూ.1.20 లక్షలు, ఆదిత్య కల్యాణ మండపం, శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్‌లో లక్ష రూపాయల వరకు బాడుగ ఉంది. ప్రొద్దుటూరులోని శ్రీదేవి కల్యాణ మండపంలో రూ.1.40 లక్షలు బాడుగ ఉన్నట్లు తెలిసింది. కడప నగరపాలక సంస్థకు చెందిన వైఎస్ఆర్ ఆడిటోరియం, పోలీసు వారి ఉమేష్ చంద్ర కల్యాణ మండపం, పద్మశాలీ కల్యాణ మండపం, మానస, ఏపీ టూరిజం వారి హరిత ఫంక్షన్ హాల్స్ బాడుగకు తీసుకోవాలంటే రూ.20 నుంచి రూ.40 వేల వరకు బాడుగ చెల్లించాల్సి ఉంటుంది.





... పెళ్లి కార్యక్రమాలు. నేడు అవన్నీ తీపి కలలుగా మిగిలిపో...ాయి.

...హ్వానం

...తికేళ్ల క్రితం వరకు అనుబంధాలు, ఆత్మీయతలే వివాహాలను నిర్వహించేది. ఓ ఇంట పెళ్లంటే చిన్నాన్న, పెదనాన్నలు, మామయ్యలు జట్లు జట్లుగా 'అరిటాకు పెళ్లి పత్రికల'తో పెళ్లి పిలుపులకు సిద్ధమయ్యేవారు. ఊర్లో పరిచయం లేని వారిని సైతం ఒకటికి రెండుమార్లు ఆహ్వానించేవారు. ఆ పిలుపులో బాధ్యతను గుర్తు చేసేవారు. ఇతర కులాల వారిని కూడా తప్పక రావాలని ఆహ్వానించడమే కాకుండా పెళ్లికి సంబంధించి వారికి కొన్ని బాధ్యతలు సైతం అప్పగించే వారు.


ఆత్మీయత ఏదీ?

ఇపుడంతా 'టైం లేదు' అనే వ్యవహారమే! అబ్బాయికి, అమ్మాయికి సెలవులు లేవు అంటూ వధూవరుల తల్లిదండ్రుల హడావుడి. ఆర్థికంగా ఉన్న వారికి ఖరీదైన ఆహ్వాన పత్రాలు, మిగతా వారి కోసం పత్రికల్లో 'సమయం లేదు, ఇదే పిలుపు అని భావించి పెళ్లికి రండి' అంటూ దినపత్రికల్లో ప్రకటనలతో సరిపెడతారు. మరీ దగ్గరి వారనుకుంటే వాట్సాప్ లేదా మొబైల్‌లో మెసెజ్‌లు పెట్టేస్తున్నారు.

పనుల్లో అంతా తామై..


అప్పట్లో వారం నుంచి 12 రోజుల పెళ్లిళ్లు జరిగేవి. నెల రోజుల ముందే ఆయా గ్రామాల్లో హడావిడి మొదలయ్యేది. ఊర్లోని దేవాలయాల వద్ద పెళ్లి కుమార్తె తండ్రి సూచన మేరకు భారీ పందిళ్లు వేసే వారు. తరలి రానున్న బంధుమిత్రుల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించే వారు. ఊర్లోని అన్ని కులాల వారు వంటలకు కావాల్సిన పొడులు, పచ్చళ్లు సిద్ధం చేయడంలోనూ, పిండి వంటల తయారీలోనూ బిజీ అయ్యే వారు.

జీవి చెట్టుకు పూజలు చేసే వారు



ప్రొద్దుటూరు: ఆ రోజుల్లో పెళ్లి పీటలను ప్రత్యేకంగా తయారు చేసేవాడిని. పెళ్లికి ముందు రోజు పెళ్లి కొడుకు కుటుంబ సభ్యులు మంగళవాయిద్యాలతో గ్రామ పరిధిలోని జీవి చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేసి టెంకాయ కొట్టేవారు. అక్కడ చెట్టు ఎక్కి పాలకొమ్మలను కొట్టి తమకు ఇచ్చేవారు. తయారు చేసిన పెళ్లి పీటలను అప్పగించే వాడిని. ఈ సందర్భంగా పెళ్లింటి వారు ఐదు అరపడుల బియ్యం, పావు కందిబేడలు, ఒకటిన్నర కేజీ బియ్యం, చింతపండు మాకు ఇచ్చేవారు. జీవి చెట్టుతో తయారు చేసి తెడ్డు కట్టె, బాసికాలను తయారు చేసి ఇచ్చేవాడిని. ఈ తెడ్డు కట్టెతోనే పెళ్లి రోజున పరమాన్నం చేసే వారు. నా ఇంటి వద్దకు పెళ్లి వారు మంగళవాయిద్యాలతో వచ్చి వీటిని తీసుకెళ్లేవారు. నేడు అలాంటి సంప్రదాయం లేదు. కేవలం డబ్బు ఇచ్చి పెళ్లి పీటలను పట్టుకెళుతున్నారు. తెడ్డు ఎక్కడా లేదు. - చిన్నయ్య ఆచారి, ఆచార్ల కాలనీ, ప్రొద్దుటూరు.

తగ్గుతున్న ప్రేమాభిమానాలు



రాజంపేట టౌన్: నా వివాహం 1969లో జరిగింది. అప్పుడు వివాహమంటే బంధువులు, మిత్రులు, గ్రామ ప్రజలు ఓ పండుగలా చాలా సంప్రదాయబద్ధంగా చేసేవారు. ఇప్పుడు ఆ సంప్రదాయం, ఆ వాతావరణం మచ్చుకైనా కనిపించడం లేదు. మనుషుల మధ్య ప్రేమాభిమానాలు రోజు, రోజుకు తగ్గిపోతున్నాయి.

- జనార్దన స్వామి, ప్రముఖ పురోహితుడు, రాజంపేట



Education

■ శ్రీనివాస I.T.I ప్రొద్దుటూరు, ఎలక్ట్రీషియన్-84, సివిల్-52 సీట్లు, స్కాలర్‌షిప్ కు అర్హులైన వారికి ఉచిత శిక్షణ. చివరి తేది: 15-08-2017, సంప్ర: 9490633112. [C-617062]

■ INTER fail, No Problem. JOIN Degree 4(Y) competative Coaching 1(Y) Degree 3(Y) Con: 998587 4048,7980956415 [C-617066]

■ శ్రీసర్వోదయ ITI ప్రొద్దుటూరులో SC, ST, BC, మైనార్టీలకు ఎలక్ట్రికల్, ఫిట్టర్, సివిల్, మోటార్ మెకానిక్ కోర్సులు ఉచితం. ఇతరులకు ఫీజ్, పాసైన వెంటనే ఉద్యోగ అవకాశం. 93976 11919, 94402 02888. [NA-7145]

SPOT ADMINISSION 2017

■ SPOT ADMINISSION 2017 B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

ADMISSIONS

■ వెటర్నరి, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్స్ లాస్ట్ డేట్: 16.08.2017, NGR Jr. కాలేజ్, మదనపల్లి, ✆ 9502491901, 9441574659. [T-434]

ADMISSIONS

■ ఉచిత హాస్టలుతో కూడిన ఉచిత చదువులు నర్సింగ్ MLT, ITI, N.G.R. Jr. కాలేజ్, మదనపల్లి, సంప్రదించండి సెల్: 9441574659, 9502491901. [T-421]

■ Medical Registration MBBS, BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

Real Estate

FLAT FOR SALE

■ 950 sft 2 BHK 5th floor west facing at Built up circle @ 2,300/- per sft with Lift/Car parking/Generator & wood work. Ph : 75693 97533, 78424 73219. [V- 1455]

■ తిరుపతి IIT,IISER, హైవేకి అనుకొని పూర్తిగా అభివృద్ధి పరచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్ ప్లాట్లు తక్కువ ధరకే. 98480 24768. [T-4080]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 94904 51313 [G-46]

■ కడప మద్రాసు రోడ్డు పద్మశాలి కళ్యాణ మంటపము ఎదురుగా రాయల్ గార్డెన్ నందు గల 8.3 సెంట్లు గల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: 9441683166, 9440569470 [C-617223]

■ రైల్వే కోడూరుM.G.రోడ్డులో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహంనగ్గర(S.L.R.స్టూడియో ప్రక్కన)డో.నెం. 9/435 గల చెప్పుల షాపు రూం&వెనుక గల ఖాళీ జాగాఅమ్మబడును.9989869877,9701573816. [T-74]

LEASE

■ అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు ఇవ్వబడును. ప్రకాశంజిల్లా, మద్దిపాడు (మం), గుండ్లాపల్లి గ్రామం (గ్రోత్‌సెంటర్ నందు) గల ఫ్యాక్టరీ అద్దెకి ఇవ్వబడును ✆ 91772 69027, 99494 48033 [O-595254]

Services

BUSINESS SERVICE



■ మీరు ఏదైనా బిజినెస్ లో 5 లక్షలు పైన నష్టపోయినచో ఇప్పుడు 20 % రిస్క్ తీసుకుని గలిగితే మీరు నష్టపోయిన అమౌంట్ తిరిగి పొందే అవకాశము. సంప్ర: 9618069684, 8328404667 [C-617067]

■ మైనపువత్తులు తయారుచేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకులు మేమే ఇస్తాం, కొంటాం. No Charges. సంప్ర|| శాంతి క్యాండిల్స్. సెల్: 7550180671, 7550180681 [K-614437]

బ్యూటిషియన్ కోర్సు

■ కేవలం 2,000/ లకే బ్యూటిషియన్ కోర్సు నేర్పించి సర్టిఫికెట్స్ ఇవ్వబడును. మరియు టైలరింగ్,హ్యాండ్ జెర్రి వర్క్స్ నేర్పించబడును. డి.సి.రోడ్, కడప. సెల్ : 9912470090 [C-617151]

WANTED DEALERS

■ LUMO GLOBAL BEVERAGES కంపెని యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.సంప్ర: 8121162646/86 [C-617211]

■ మైనపువత్తులు తయారు చేసి రోజూ 2700/- సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం, కొంటాం. నో చార్జెస్. శ్రీనివాస కేండిల్స్ & డాల్స్. ఫోన్ : 73583 34171 / 99404 68903 [V- 596885]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర|| రేవతి - 91399 44327 & 91399 39828. [R-173]

■ వాకిస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించు కోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884225]

■ శ్రీదత్తసాయి మ్యారేజ్ లింక్స్ (హిందువులకు మాత్రమే) వధు, వరుల పూర్తి వివరములతో సంప్రదించవలెను.రిజిస్ట్రేషన్‌ఫీజు లేదు. సంప్ర|| కె.చంద్రబాబు, నెల్లూరు. సెల్: 89773 40504. [N-6952]

■ సబ్‌డీలర్లు కావలెను. MC బ్రాండ్ సోడా, జీరామసాలా & కూల్‌డ్రింక్స్ మార్కెట్ చేయుటకు వైయస్ఆర్‌కడప జిల్లాలో సబ్ డీలర్లు కావలెను. సంప్ర||✆ 9951671114, 9908875915 [O-595425]

■ కడప జిల్లాలోని అన్ని ప్రముఖ ప్రాంతాలలో Amazon స్టోర్స్ బుకింగ్ పాయింట్స్ నడుపుటకు ఆసక్తి గల వారు సంప్ర|| ✆ 91216 01669 [O-595423]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

XEROX MECHINES

■ Konica Minolta, Keysara (Brand New) Canon (RC) A4, A3 Black & White, Colour మిషన్స్‌పై ఇండిపెండెన్స్ డే సందర్భంగా స్పెషల్ డిస్కౌంట్ కలదు. Wanted Ressallers. Sree Raama Sai Office Solutions Pvt. Ltd, Xerox Mechines Sales & Service. కామయ్యతోపు సెంటర్, విజయవాడ.✆ 92464 99456, 9248385555. [B-884172]

సర్టిఫికెట్స్ పోయినవి

■ టి.ఏస్. అబ్దుల్ సమీర్, తండ్రి టి.ఏస్ ఖాజావలి ఆర్ట్స్ కాలేజీ రోడ్ ప్రొద్దుటూరు కు చెందిన 10th,ఇంటర్, మార్కెలిస్ట్ టి.సి గాంధీరోడ్డు నుండి ఇంటికి వెళ్ళుతుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన తెలుపగలరు.సెల్: 8185871894 [C-884779]

కొవ్వొత్తుల తయారీ

■ శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారీ కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర|| ✆ 76609 89825 [O-592892]

ASTROLOGY

■ మీఇల్లు చూసి అంతాకొలిచి వాస్తుమార్పులు చెప్పబడును.కొత్త ఇంటిప్లానులు100% గ్యారంటీతో ఇవ్వబడును. వాస్తు ప్రకారం నిర్మించుకున్నట్లైతే గొప్ప అదృష్టం పొందగలరు. వాస్తుశాస్త్ర నిపుణులు ఎం. మున్నెయ్య. Ph: 96409 64570 [G-609525]

HEALTH CARE



RHEUMATOLOGY



■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]


EYE CARE CENTRE

■ డా|| ప్రీతిమోహంతి, Ex. Chief Surgeon, Vasan in TPT శుక్లం ఆపరేషన్ అనుభవజ్ఞులు. రైల్వే కోడూరు, డా|| ఆయూబ్‌ఖాన్ హాస్పిటల్ ప్రతి నెల 1వ & 3వ ఆదివారం. ✆ 0877-2282286, 9393458357 [T-4743]

జాయింట్ రీప్లేస్‌మెంట్


■ డా|| వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు ఆత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పటల్ నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2241]

NEURO



■ డా|| M.సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2250600, 9949916060. [T-4031]

GASTROENTEROLOGIST



■ డా||S.అన్వర్‌బాషా MBBS; DNB (Gen Surg) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ(Ex.SVIMS) ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్,గర్భసంచిఆపరేషన్లు,వీడియో-ఎండోస్కోపి ద్వారా అల్సర్,ఎసిడిటీ,గ్యాస్‌ట్రబుల్, అజీర్ణ ము,గుండెల్లోమంట,తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/చికిత్స.హెర్నియా,థైరాయిడ్, రొమ్ముట్యూమర్లు,క్యాన్సర్,ఫైల్స్,ఫిస్టులా,ఫిషర్స్, హైడ్రోసిల్‌కుఆపరేషన్లు.జాండిస్,లివర్‌జబ్బులు,డయాబెటిక్ ఫుట్‌కేర్. M.M.Hospital, D.No. 18-1-92/B,యశోదానగర్,Opp.ఆంధ్రాబ్యాంక్, K.T.రోడ్డు,తిరుపతి,2255226, 8500051279. [T-845768]

Wanted

■ Wanted male/female computer operator. accounts tally 5000/- to 6000/- salary, NABI Agencies .H.No:17/ 152, mandy bazar, kadapa-9912007806 [C-884527]

■ కడప లోని ప్రముఖ నర్సింగ్ కళాశాలలో పనిచేయుటకు B.SC నర్సింగ్, faculty కావలెను.Cook వాచ్‌మెన్,స్వీపర్ కావలెను ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 7995049672,7981958743 [C-617154]

■ కడప పట్టణం నందు లేడీస్ హాస్టల్‌లో వంట చేయుటకు ఆడమనిషి కావలెను. వసతి సౌకర్యం కల్పించబడును.సంప్ర: 9849800470, 986630052 [C-617219]

■ కడప జిల్లా మొత్తం మీద Paytem బ్యాంక్ నందు బ్యాలెన్స్ అకౌంట్ ఓపెన్ చేయుటకు ఏజెన్సీ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.సంప్ర: 9676901189 [C-860604]

■ జాబ్‌మేళా :ప్రముఖ SFC కంపెనీలో పనిచేయుటకు BOys కావలెను వయస్సు:18-28 సం||ల గల వారికి ఈ అవకాశము జీతం:10,000 ఫ్రీరూం+ఇంటర్వ్యూ జరుగుతున్నది. సంప్ర: 7675800566, 9581373681 [C-617207]

■ కడపలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను. Age: 25-35 12 గం|| డ్యూటి. 7000+భోజనం./ 8 గంటలు డ్యూటి 5,300.సంప్ర:9885698190, 7702936190 [C-617152]

■ ప్రొద్దుటూరు లోని ప్రముఖ ఇంటర్‌నేషనల్ ప్రైమరీ స్కూల్ లో పనిచేయుటకు ఆసక్తిగల మహిళా టీచర్లు కావలెను.సెల్: 9000432367,7019539789 [C-884767]

■ పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ జాబ్‌చేసే అవకాశం ఈ రోజుకు సెమినార్‌కు 2 PM హాజరు మాత్రమే అవ్వండి.సంప్ర: 8019649942 [C-617222]

■ ప్రొద్దుటూరు లో Airtel DTH నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:SLV టెలిసర్వీస్ గాంధీరోడ్డు,ప్రొద్దుటూరు. జీతం: 7500/- సెల్: 7286993607 [C-860533]

■ మంగంపేటలో పల్వరైజింగ్ మిల్‌లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. Q: Inter.10th, Sal: 8000 Free acomimidation 8 గం|| డ్యూటి సంప్ర: 9000216365, 7981956270 [C-617155]

■ ప్రొద్దుటూరు లోని శ్రీ సాయి మల్టి స్పెషాలిటి హాస్పిటల్ నందు పనిచేయుటకు డ్యూటి డాక్టర్స్ M.B.B.S, GNM BSC నర్సింగ్ అనుభవం గల వారు కావలెను.సంప్ర: 9494641010 [C-617068]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 8297057216 [C-617224]

■ MMC కంపెని రాయలసీమలో కొత్తగా ప్రారంభించే బ్రాంచ్‌లో 10-డిగ్రీ P/F, A:18-26, సం|| యువతీ యువకులకు జాబ్స్ కలవు. Income: 7000-15000/- నో ఫీజు, రూం ఫ్రీ. ✆ 8179527377 [T-5114]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ జాబ్స్: BBMC బ్రాంచీలలో ట్రైనీ మేనేజర్‌గా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన Age: 26 సం|| యువతి యువకులు కావలెను. నోఫీజు ✆ 9440388692 [T-5113]

■ జిల్లా అంతటికి 1 డీలర్ మరియు మండలాల వారిగా ఏజెంట్లు కావలెను. మంచి ఆదాయం మహిళలు 10-డిగ్రీ, Office, రూం వున్నవారు సంప్ర: 9247159687. [T-2226]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. 70320 47644. [T-2235]

■ Wanted Distributor cum Logistic Partner for Reputed online shopping company. ✆ 84998 08777 [B-599163]

■ Hyd. లో ఫిలిం ఫంక్షన్ హాల్స్‌కి, 5 స్టార్ హోటల్స్‌కి క్యాటరింగ్ బాయ్స్, హెల్పర్స్, హౌస్‌కీపింగ్, సెగార్డ్స్ కావలెను. జీ: 10,500- 12,000/- రూం+ భోజనం ఫ్రీ సాత్విక (ఎ) ప్రైజెస్, రెజిమెంటల్ బజార్, Sec. 9618393208. [H-693386]

■ హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోం నందు నర్సులు,ఆయాలు,అటెండర్లు కావలెను.వయస్సు: 20-45 సం||, వసతి+ భోజనం + నెలకు 9 వేల పైన. 9848432559/7658930880 [H-693261]

■ ఇండియన్ గ్రూప్ ఆఫ్ కంపెని NDDలో ఉద్యోగాలు. అ:10th,డిగ్రీ, డిప్లొమా, జీతం: 5,000-8,000 శిక్షణ తర్వాత 15,000, నో ఫీజు, ఉచిత వసతి సంప్ర: 9866065776. [T-863160]

■ Wanted Distributor cum Logistic Partner for Reputed online shopping company. ✆ 84998 08777 [B-599163]

■ MNC లో పనిచేయుటకు BPO (Voice/ Non Voice) Tech Support Executives కావలెను.ట్రైనింగ్ ఇచ్చి Join చేయించబడును. S:15K-25K, 91824 97779, 7997604165. [T-2211]

■ పెద్దవారికి సేవ చేయుటకు యువతి యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం+వసతి. సంప్ర: H.No: 30-642/4/1A, ECIL, HYD. 9502192727 / 9000165899 [HA-16005]

గమనిక

జిల్లాలో విస్తారంగా టమాట సాగు

- 3 వేల హెక్టార్లల్లో సాగు
- మరో నెలలో దిగుబడి
- ధరలతో సాగుపై మొగ్గు చూపిన రైతులు


భూమయ్యగారిపల్లె వద్ద సాగులో ఉన్న టమోట

వేముల :

ఈ సీజన్‌లో టమోట సాగు పెరిగింది. జిల్లా వ్యాప్తంగా 3వేల హెక్టార్లకు సాగు విస్తరించింది. మరో నెలలో దిగుబడులు రానున్నాయి. ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు సాగుపై ఆసక్తి కనబరిచారు. ఎప్పుడైనా.. ఏ సీజన్ లోనైనా టమాటా సాగు చేసుకునే అవకాశం ఉండడంతో ఎక్కువ శాతం మంది రైతులు ధరలు ఉన్నప్పుడే సాగు చేసి లాభాలు ఆర్జిస్తున్నారు.

ఎకరాకు రూ. 20 వేలకుపైనే పెట్టుబడి

రాయచోటి డివిజన్‌లోని గాలివీడు, చిన్నమండెం, సుండుపల్లె, వీరబల్లె, సంబేపల్లె, పులివెందుల డివిజన్‌లోని వేముల, పులివెందుల, వేంపల్లె, లింగాల మండలం, కమలాపురం డివిజన్‌లోని వీరపునాయునిపల్లె, పెండ్లిమర్రి, వల్లూరు, సి.కె.దిన్నె మండలాల్లో ఎక్కువగా టమాట సాగు చేశారు. టమాట సాగుకు ఎకరాకు రూ. 20వేలకుపైనే పెట్టుబడులు పెట్టారు. టమాట నారు, సత్తువ, మందులు, కూలీ ఖర్చులు పెరిగడంతో పెట్టుబడులు అధికమయ్యాయని రైతులు చెబుతున్నారు.

ధరలు ఉంటాయనే ఆశతో..

టమాట దిగుబడులు వచ్చే సమయానికి ధరలు ఉంటాయనే ఆశతో రైతులు సాగు చేశారు. నెల కిందట వరకు టమాటకు ఆశించిన ధరల్లేవు. దీంతో ముందుగా సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధరల్లేక టమాటలు కోత కోసే కూళ్లు, రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కాకపోవడంతో తోటలను వదిలేశారు. అయితే నెలాఖరులో ధరలు రావడంతో కొంత మంది రైతులకు పెట్టుబడులు దక్కాయి. ప్రస్తుతం మార్కెట్‌లో టమాట ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇందులో సంగం ధరలు దిగుబడి వచ్చే సమయానికి ఉన్నా ఆదాయం ఉంటుందనే ఆశతో రైతులు ఉన్నారు.

పూత, కాయ దశలో తోటలు

టమాట కాయలు మరో నెలలో కోతకు రానున్నాయి. ప్రస్తుతం తోటలు పూత, కాయ దశలో ఉన్నాయి. అయితే ధరలు ఇప్పట్లో తగ్గేలా కనిపించకపోవడంతో తాము పండించిన పంటకు మంచి ధర గిట్టుబాటయ్యే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. మార్కెట్‌కు పూర్తిస్థాయిలో టమాటలు సరఫరా అయ్యేవరకు ధరలు తగ్గే పరిస్థితి ఉండదని ఉద్యాన శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నెలన్నర రోజులుగా ధరలు ఉండటంతో టమాట సాగు చేసిన రైతులు ఆదాయం కళ్లజూస్తున్నారు.

5 ఎకరాల్లో టమాట సాగు చేశా



మార్కెట్ ధరలు ఆశాజనకంగా ఉండటంతో 5ఎకరాలలో టమాట సాగు చేశా. సాగుకు రూ 1.50 లక్షల పెట్టుబడి పెట్టా. పంటకు తెగుళ్లు సోకడంతో మందులను పిచికారీ చేస్తూ అదుపు చేస్తున్నాం. మరో నెల రోజుల్లో టమాటలు కోతకు రానున్నాయి. ఆ సమయానికి ధరలు ఉంటాయనే ఆశతో ఉన్నాం.

– రాజేంద్రనాథరెడ్డి, టమాట రైతు, భూమయ్యగారిపల్లె

ధరలు ఉంటాయనే ఆశతో పెరిగిన సాగు

ధరలు ఇలాగే ఉంటాయని జిల్లా వ్యాప్తంగా టమాట సాగు పెరిగింది. ఈ సీజన్‌లో సాగు పెరగడంతో జిల్లా అంతటా ఒకేసారి దిగుబడులు వస్తే మార్కెట్‌పై తీవ్ర ప్రభావం ఉంటుంది. దీంతో ధరలు తగ్గిపోయే ప్రమాదం లేకపోలేదు. దశలవారీగా తోటలలో టమాటలు దిగుబడులు వస్తే ధరలు స్థిరంగా ఉండవచ్చు. దీంతో రైతులకు కూడా ఆదాయం ఆశించిన మేర వచ్చే అవకాశం ఉంది.

– వెంకటేశ్వరరెడ్డి, ఉద్యానశాఖ ఏడీ, కడప

చిన్నారుల్లో పౌష్టికాహార లోపం ఉండొద్దు


మాట్లాడుతున్న కలెక్టర్ బాబురావు నాయుడు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : పిల్లలు, గర్భిణుల్లో పౌష్టికాహార లోపం తలెత్తకుండా చేయాల్సిన బాధ్యత అంగన్‌వాడీలపై ఉందని జిల్లా కలెక్టర్ బాబురావు నాయుడు పేర్కొన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశం హాలులో అంగన్‌వాడీలు, సీడీపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు సరఫరా అయ్యే కోడిగుడ్లు, పాలు కూరగాయలు, సరుకులు నాణ్యతగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది ఏం పనిచేస్తున్నారో మాకు సమాచారం అందుతుందని.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గల్ఫ్ బాధితుల కోసం ఆవిష్కరించిన యాప్ గురించి వివరించారు. అక్కడ ఇబ్బంది పడే వారి వివరాలను తెలుసుకుని ఈ యాప్ ద్వారా సహాయ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ మమత, ఏపీడీ శ్రీదేవి, డీసీపీఓ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టని నిబంధనలు... పక్కనే దుకాణాలు.!

- మద్యం షాపుల్లో నిరంతరం అమ్మకాలు
- రాత్రి వేళల్లో అధిక ధరలకు విక్రయం.!
- కార్యాలయాలకే పరిమితమైన ఎక్సైజ్ అధికారులు


భగత్‌సింగ్ కాలనీలో ఆందోళన చేస్తున్న మహిళలు, ప్రజాసంఘాలు (ఫైల్)

ప్రొద్దుటూరు క్రైం : 'రాజు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కొదవనా' అన్న చందంగా ఉంది ఎక్సైజ్ అధికారుల పని తీరు. మద్యం షాపుల ఏర్పాటులో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఆస్పత్రి సమీపంలో, రాష్ట్ర రహదారుల పక్కన మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. మారిన నిబంధనలతో చాలా షాపులు జనావాసాల మధ్యన వెలియడంతో.. మహిళలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆ మద్యం షాపులపై అభ్యంతరాలు

కొర్రపాడు రోడ్డులోని రెండు మద్యం షాపులకు ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు జారీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలో ఉన్న జిల్లా ప్రధాన (ఎండీఆర్) రహదారుల పక్కన మద్యం షాపులను ఏర్పాటు చేసుకోవచ్చని ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. దీని ప్రకారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి సంబంధించి కొర్రపాడు రోడ్డులోని ఆర్ అండ్‌బీ బంగ్లా వరకు ఎండీఆర్ రహదారి ఉంది. బంగ్లా తర్వాత నుంచి స్టేట్ హైవే కిందికి వస్తుంది.

మండల కేంద్రాల్లో రోడ్డు పక్కనే...

మండల కేంద్రాల్లో అయితే స్టేట్ హైవే ఉన్నప్పటికీ రోడ్డు పక్కనే మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకోవచ్చని ప్రభుత్వ జీఓలో ఉంది. దీంతో కొర్రపాడు రోడ్డులోని భగత్‌సింగ్ కాలనీలో రెండు మద్యం షాపులు వెలిశాయి. వీటిపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వీటి ఏర్పాటు విషయంలో పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాంధీరోడ్డులో కూడా ఒక బార్, మద్యం దుకాణానికి నిబంధనలను కాదని లైసెన్సులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. లైసెన్సుల మంజూరుపై స్థానిక ఎక్సైజ్ ఉన్నతాధికారులపై కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని పట్టణ ప్రజలు చెబుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ లోపంతో..

గతంలో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ శంభూప్రసాద్ నిత్యం మద్యం దుకాణాల పర్యవేక్షణ చేసేవారు. కింది స్థాయి అధికారులతో కలిసి తరచూ షాపుల్లో ఉన్న మద్యం నాణ్యతను పరిశీలించి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించేవారు. రామేశ్వరం రోడ్డులోని మద్యం దుకాణంపై దాడి చేసి మద్యం కల్తీ చేస్తున్న ముఠాను అప్పటి ఈఎస్ స్వయంగా పట్టుకున్నారు. అయితే ప్రస్తుత అధికారులు తనిఖీలు చేయకుండా.. కార్యాలయాలకే పరిమితమైనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని మద్యం షాపుల్లో రాత్రి 10 దాటిన తర్వాత ఎమ్మార్పీ కంటే అదనంగా వసూలు చేస్తున్నారు. రాత్రి 10 నుంచి మరుసటి రోజు ఉదయం వరకూ ఎక్కువ ధరలకు మద్యం విక్రయిన్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. అయితే రామేశ్వరం రోడ్డులో నివాసాల మధ్యన ఐదు మద్యం షాపుల ఏర్పాటుపై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ప్రజా సంఘాల నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వీటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగుతున్నారు.

అధికార పార్టీ నాయకుల బరితెగింపు.!

కడప కార్పొరేషన్: అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల బరితెగింపు పరాకాష్టకు చేరింది. అధికారంలో ఉన్నాం కదా...మమ్మల్ని ఎవరు ఏం చేయగలరన్న అహంతో శనివారం కూడా పాత కడప చెరువులో మట్టి అక్రమ రవాణాను నిరాటంకంగా కొనసాగించారు. అనుమతి లేకుండా పాత కడప చెరువులోని మట్టిని రియల్ ఎస్టేట్ ప్లాట్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనంపై ఈనెల 12వ తేదీ 'చెరువును చెరబట్టారు' శీర్షికతో సాక్షి కథనం ప్రచురించిన విషయం విదితమే. అయితే ఇరిగేషన్ అధికారులు, కేసీ కెనాల్ అధికారుల అసమర్థత వల్లే ఇంత దర్జాగా మట్టి అక్రమ రవాణా చేస్తున్నట్లు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అక్రమార్కుల నుంచి పాతకడప చెరువును కాపాడాలని వారు కోరుతున్నారు.

మద్యం షాపులను తొలగించాలని నేడు దీక్ష

- ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆందోళన
- ఐక్యవేదిక నాయకులు, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు :

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని వసంతపేటలో వరుసగా ఉన్న ఐదు మద్యం షాపులను తొలగించాలని కోరుతూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. అధికార పార్టీ మినహాయించి అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి మద్యం షాపులను తొలగించేందుకు ఐక్యవేదికగా ఏర్పడ్డాయి.

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

స్థానిక మున్సిపల్ పార్కులో శనివారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ దుకాణాలను తొలగించాలని విడతల వారీగా ఆందోళనలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. మహాత్మాగాంధీ చూపిన బాటలో తొగటవీరక్షత్రీయ కల్యాణ మండపం పక్కనున్న ఖాళీ స్థలంలో ఆదివారం దీక్ష చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో కూడా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. దీక్షలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ, ఐక్యవేదిక కన్వీనర్ పద్మ మాట్లాడారు. సమావేశంలో విరసం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి, రచయితల సంఘం జిల్లా కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొర్రా రామాంజనేయులు, చైతన్య మహిళా సంఘం కో కన్వీనర్ సర్తాజ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

• వివాహ వేడుకలో ప్రముఖుల సందడి


వరుడికి వివాహ శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ సురేష్‌బాబు పక్కన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


వరుడుతో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి

పులివెందుల రూరల్ : పట్టణంలోని శిల్పారామంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, తులశమ్మ దంపతుల కుమారుడు యశ్వంత్‌రెడ్డి రావులకొలనుకు చెందిన శ్రీనివాసరెడ్డి, రమాదేవి దంపతుల కుమార్తె శ్రావణిల వివాహానికి పలువురు ప్రముఖులు విచ్చేశారు. శనివారం ఉదయం జరిగిన వివాహానికి ఆ పార్టీ జిల్లా సమన్వయకర్త, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి, రాయచోటి, రైల్వేకోడూరు, మైదుకూరు, కడప ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి, అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్‌బాబు, జెడ్పీ చైర్మన్ గూడూరు రవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అమరనాథరెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ తిరుపాల్‌రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ, పార్టీ నేత వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, ఎన్ఎస్‌పీఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత ఎన్ శివప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుత్తా నరసింహారెడ్డిలతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం

కడప కల్చరల్ : స్థానిక కాగితాలపెంటలో హజరత్ పీర్–యే–ముర్షద్ సయ్యద్ రసూల్ షావలి సాహెబ్ దర్గా ఉరుసు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి అహ్మదుల్లా, ఆయన కుమారుడు అస్రపుల్లా, ఆమజీ కార్పొరేటర్ ఇనాయతుల్లా, కాల్‌టెక్స్ హాఫీజుల్లా, సిరాజ్ తదితరులు ఈ ఉత్సవంలో పాల్గొని గురువుల మజార్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దర్గా ప్రతినిధులు అన్వర్‌బాషా, ఇంతియాజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛభారత్

వైవీయూ : నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)లో శనివారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ సుబ్బనరయస్య మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలను శుభ్రం చేయడం సంతోషంగా ఉందన్నారు. కనీసం వారానికి రెండుగంటల పాటు పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు డా.ఆర్ నీలయ్య, డా మహేష్, ఎన్‌సీసీ కేడెట్స్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడతాం

కడప అర్బన్ : ఏపీఎస్ ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఎంప్లాయిస్ యూనియన్ కడప రీజనల్ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. సీపీఐ కార్యాలయంలో శనివారం కడప రీజనల్ పరిధిలోని 8 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో ఈయూ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీవీ నరసయ్య, కడప జోనల్ అధ్యక్షుడు కేకే కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కడప రీజనల్ గౌరవాధ్యక్షుడు నాగసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేతనైన మేర సాయం చేయాలి

వైవీయూ : మనకు చేతైన మేర సాయం చేయాలని పుష్పగిరి విద్యాసంస్థల డైరెక్టర్ ఎం వివేకానందరెడ్డి పేర్కొన్నారు. ఆయన తన జన్మదినం సందర్భంగా నగరంలోని ఆల్‌షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సమీరుల్లా, ఫహాద్, సమీర్‌ఖాన్, గౌస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బ్లూ డే



నీలం రంగు దుస్తులతో చిన్నారులు

కడప ఎడ్యుకేషన్ : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని నారాయణ స్కూల్లో శనివారం బ్లూడేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులంతా బ్లూ కలర్ దుస్తులను ధరించి తరగతి గదులను నీలం రంగుతో అలంకరించారు. అనంతరం డివిజనల్ డీన్ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల పిల్లలకు రంగులపై అవగాహన కలుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ రేణుకాదేవి, పొగ్రాం ఇన్‌చార్జి సరోజ రంగుల యొక్క ప్రాధాన్యతను వివరించారు.

యువతే జాతి సంపద

కడప కల్చరల్ : మన దేశంలో యువతను జాతి సంపదగా భావించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక అమృతహస్తం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టెం కిరణ్ గంగిరెడ్డి యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దంటూ రూపొందించిన పోస్టర్లను శనివారం సెలెక్టెడ్ జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్యకూ ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. కిరణ్ గంగిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో ఈ పోస్టర్లను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పురుషుల కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై హరేరామమూర్తి పాల్గొన్నారు.

నేత్ర పర్వం..

పాలకొండ్రాయస్వామి కల్యాణం

కడప కల్చరల్ :

నగర సమీపంలోని పాలకొండల్లోగల శ్రీ పాలకొండ్రాయస్వామి, లక్ష్మీమాత కల్యాణోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం మూడవ శనివారం ధార్మిక కార్యక్రమాలకు అత్యంత విశిష్ఠమైనదిగా భావిస్తూ ఆలయ ఈఓ శ్రీధర్, చైర్మన్ బాల ఓబుల్‌రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక వేదికపై ఉత్సవర్లను కొలువుదీర్చి కల్యాణ క్రతువును క్రమంగా నిర్వహించారు. మాంగల్యాన్ని భక్తులకు దర్శనం చేయించి అమ్మవారి గళసీమల్లో అలంకరించారు. అనంతరం దాతల సహకారంతో ముత్యాల తలంబ్రాలు కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అడుగడుగునా గోవింద నామ స్మరణ చేశారు.

బాలాజీ ట్రస్టు ఆధ్వర్యంలో..

స్థానిక ఇందిరానగర్‌కు చెందిన బాలాజీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పాలకొండ్రాయస్వామి సన్నిధిలో అన్నదానం నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ ఏటూరి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, రిమ్స్ సీఐ మోహన్‌ప్రసాద్, కిశోర్‌కుమార్‌రెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి తదితరులు భక్తులకు అన్నదానం చేశారు.


భక్తులకు మాంగల్య దర్శనంగావిస్తున్న అర్చకులు

ఘనంగా ఎమ్మెల్యే అంజద్‌బాషా జన్మదిన వేడుకలు

కడప కార్పొరేషన్: కడప శాసనసభ్యులు ఎస్‌బీ అంజద్‌బాషా జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం కార్యదర్శి సికిందర్, ఎస్ఎండీ షఫీ ఆధ్వర్యంలో కేక్‌ను ఎమ్మెల్యే అంజద్‌బాషా కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజద్‌బాషా ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని, రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. యువజన విభాగం నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. అంతకుముందు సికిందర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గిండి మధువర్ధన్ రెడ్డి, ఎంపీ సురేష్, చల్లా రాజశేఖర్, జమ్మిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పీ సంపత్‌కుమార్, కరిముల్లా, బండి ప్రసాద్, బండి బాబు, ఖాజా, షామీర్‌బాషా, మహిమలూరి వెంకటేష్, మహిళా నేతలు పత్తి రాజేశ్వరి, సంధ్యారాణి, కృష్ణవేణి, సుశీలమ్మ, తులశమ్మ తదితరులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాల్చి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలపగా, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పస్తం అంజి, 48వ డివిజన్ నాయకులు సుబ్బన్న, ఓబుల్‌రెడ్డి, యాసిన్ బాషా పాల్గొన్నారు. అలాగే 36వ డివిజన్ ఇన్‌చార్జి పీరా, రఫీ ఆధ్వర్యంలో కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో తారిఖ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా స్థానిక రవీంద్రనగర్‌లోని అల్‌షిఫా మానసిక వికలాంగుల కేంద్రంలోని పిల్లలకు జాకీర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అంజద్‌బాషా

అంజద్‌బాషా కప్ టోర్నమెంట్‌లో గోల్డెన్ లెవెన్ విజయం

కడప కార్పొరేషన్: ఎస్‌బీ అంజద్‌బాషా పుట్టిన రోజు సందర్భంగా కేకేఆర్ సభ్యులు అంజద్‌బాషా కప్ క్రికెట్ పోటీ నిర్వహించారు. స్థానిక గుడ్ బర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలో గోల్డెన్ లెవెన్ జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకొని 16 ఓవర్లలో 165 పరుగులు చేసి 4 వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన సూపర్ కేకేఆర్ జట్టు 51 పరుగులకే ఆలౌట్ అయ్యింది. గోల్డెన్ లెవెన్ జట్టులో 56 పరుగులు చేసిన మహేంద్రకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. వైఎస్ఆర్ సీపీ మైనార్టీ నగర అధ్యక్షుడు షఫీ విజేతకు బహుమతి అందజేశారు. మన్సూర్ అలీఖాన్, కేకేఆర్ సభ్యులు అబుబకర్, పఠాన్ సుహైల్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



ఎస్ఆర్ రంగనాథన్‌కు ఘన నివాళి

కడప కల్చరల్ : గ్రంథాలయ శాస్త్ర నిపుణులుగా దేశంలోని గ్రంథాలయ వ్యవస్థకు ఎనలేని సేవలు అందించిన ఎస్ఆర్ రంగనాథన్‌కు ఘన నివాళి అర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబాపురం వెంకట రమణారెడ్డి, సిబ్బంది రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ లైబ్రేరియన్ కే ప్రకాశ్, సీనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, గ్రంథాలయ అధికారులు టీ సురేష్, కృష్ణకిశోర్ రెడ్డి, అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

కడప రూరల్ : నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చురుకోవాలని ఎంజీఐ టెక్నాలజీస్ డైరెక్టర్ గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆ సంస్థను ఏర్పాటు చేసి ఏడాదిన్నర పూర్తయిన సందర్భంగా గీతమ్స్ కాలేజీలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆ జాబ్ మేళాలో ప్రముఖ ఏఈజీఐఎస్ సొల్యూషన్స్, ఏఐటీ సొల్యూషన్స్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. జాబ్ మేళాకు 300 మంది హాజరు కాగా, 25 మంది ఎంపికయ్యారు. గీతమ్స్ కాలేజి కరస్పాండెంట్ అలీ అక్బర్ మాట్లాడుతూ తమ కాలేజీలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యూష, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మేధాశక్తిని మేల్కొల్పితే

విజయం వరిస్తుంది

కడప ఎడ్యుకేషన్ : విద్యార్థి తనలోని మేధాశక్తిని మేల్కొల్పితే విజయం తప్పక వరిస్తుందని ప్రముఖ సైకాలజిస్టు ఓ వెంకటేశ్వరెడ్డి సూచించారు. నగర శివార్లలోని రామచంద్రాపురంలోని బాలాజీ ఎంబీఏ కళాశాలలో శనివారం ఓరియంటేషన్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ నైపుణ్యం ఉంటుందన్నారు. ఏకాగ్రత, పట్టుదలతో చదివినప్పుడే విజయాన్ని సాధించగలరన్నారు. కళాశాల చైర్మన్ లేవాకు నితీష్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ విభాగంలో ఎంబీఏకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నూర్జియా నస్రీన్ మాట్లాడుతూ చీమలకు ఉన్న క్రమశిక్షణను విద్యార్థులు అలవరచుకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోగలరన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడీలు లక్ష్మీ, చంద్రిక, డీన్ చంద్రిక, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

చేయూతగా 'మేము సైతం'

కడప అర్బన్ : నగరంలోని ప్రకాష్ నగర్‌లో 'మెప్మా' ఆధ్వర్యంలో నడుపుతున్న నిరాశ్రయుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతూ కూలి పనులు చేసుకుంటున్న నాగరాజు (30)కు అనారోగ్యం కావడంతో క్లిష్టతరమైన ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. కర్ణాటక రాష్ట్రం హుబ్లీకి చెందిన అతనికి హిమాలయ హాస్పిటల్స్‌లో పరీక్షలు చేయగా, సూర్య హాస్పిటల్స్ వారు ఆపరేషన్ చేయాలనీ అక్కడుకు రెఫర్ చేశారు. అతని ఆపరేషన్‌కు అవసరమైన డబ్బుల కోసం ఆయన మేము సైతం వారిని సహాయం కోసం విన్నవించారు. వారు వెంటనే స్పందించి నాగరాజు శస్త్ర చికిత్సకు అవసరమైన రూ.20 వేలును అందించారు. కార్యక్రమంలో మేము సైతం సభ్యులు పాల్గొన్నారు.


నాగరాజుకు ఆర్థిక సాయం చేస్తున్న మేము సైతం సభ్యులు

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వ్యునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2. భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3. అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4. 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5. దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6. ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7. 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8. రాజకీయ పార్టీలు జారీ చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9. ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10. యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11. 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12. ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13. పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14. కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15. 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16. రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17. ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18. 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19. దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20. 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21. ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ -20(2) పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22. ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23. లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25. ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26. అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' (Aristocracy) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27. ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28. భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29. ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్
4) హెన్రీ -XVI క్లాస్

30. రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31. 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33. రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34. ఆర్టికల్ - 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35. న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) అల్ట్రా వైరస్

36. 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37. శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ నియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40. 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41. పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42. 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43. 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44. 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (Iron curtain) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45. 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46. అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతీ కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47. 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (Constitutionalism) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48. 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49. 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50. 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?



N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks & Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాతృ జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కనుక్కోండి జవాబు: 3

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.




గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant


d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



వైఎస్సార్ జిల్లా | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి

గండి.. భక్తులతో నిండి..

చక్రాయపేట :

గండి క్షేత్రం భక్తజనసంద్రమైంది. శ్రావణ మాసం మూడో శనివారం కావడంతో ఉదయంనుంచే పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దేవస్థాన ప్రధాన అర్చకులు కేసరి, రాజారాం రమేష్ తెల్లవారుజామున 5గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, చైర్మన్ వడ్లకుంట రాజారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఉత్సవాల సందర్భంగా కందుల రాజమోహన్‌రెడ్డి, సతీమణి మహేశ్వరి బెంగళూరు నుంచి సుమారు లక్ష రూపాయలతో తెప్పించిన పూలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అమరనాథరెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి,లక్కిరెడ్డిపల్లె జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, వేంపల్లె యూత్ కన్వీనర్ వేణు, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆదికేశవరెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు పాపాఘ్ని నదిలో స్నానాలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి దాదాపు 2 నుంచి 3 గంటల సమయం పట్టింది. అంజన్నకు దాదాపు రూ.15లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ పట్టెం గురుప్రసాద్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పులివెందుల రూరల్ సీఐ రామకృష్ణుడు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రథమ చికిత్స కోసం చక్రాయపేట వైద్య సిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గండి క్షేత్రానికి వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు వేంపల్లె టీవీఎస్ షోరూం అధినేత సహదేవరెడ్డి, గోనుమాకులపల్లె ప్రభాకర్ రెడ్డి, ఎర్రగుంట్లకు చెందిన బిస్మిల్లా బాస్, పులివెందులకు చెందిన ఆంజనేయ లారీ ట్రాన్స్‌పోర్ట్, వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేంపల్లెకు చెందిన ఉషాకిరణ్ స్కూలు కరస్పాండెంట్ రమణారెడ్డి భక్తుల కోసం ఇడుపులపాయ క్రాస్, గండి, అద్దాలమర్రి క్రాస్ ప్రాంతాల్లో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించారు.



క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు

స్వామివారికి ప్రత్యేక పూజలు







పాపాఘ్ని నది వద్ద పుణ్య స్నానాలు, అన్నదాన కార్యక్రమం, గండి క్షేత్రంలో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, అమరనాథరెడ్డి, తదితరులు

భక్తిశ్రద్ధలతో మనగుడి

కడప కల్చరల్ : టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మనగుడి కార్యక్రమాన్ని శనివారం జిల్లా అంతటా భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఆలయాన్ని శుభ్రపరిచి పూజలు నిర్వహించారు. కడపలో ధర్మ ప్రచార పరిషత్, ధర్మ పరిరక్షణ ట్రస్టు సభ్యులు మాసాపేట సర్కిల్‌లోని శ్రీ రామాలయంలో మన గుడి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయం వెలుపల, లోపల శుభ్రపరిచారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు నూతన వస్త్రాలను అలంకరించారు. టీటీడీ పంపిన రక్షాకంకణాలు, పసుపు కుంకుమలు, కలకండ ప్రసాదం భక్తులకు అందజేశారు. సంస్థ జిల్లా కార్యదర్శి రాంమహేష్, సభ్యులు భూపతి, భారవి, ఆలయ చైర్మన్ రామసుబ్బయ్య, సత్సంగ సభ్యులు పాల్గొన్నారు. రెండవరోజు కార్యక్రమంగా ఆలయ శుద్ధిజరిగిన ఆలయాల్లో ఆదివారం నగర సంకీర్తన,భజనలు నిర్వహించనున్నారు.

నేడు, రేపు కృష్ణాష్టమి వేడుకలు

కడప కల్చరల్ : కడప నగరం ద్వారకానగర్‌లోని శ్రీ మురళీకృష్ణాలయంలో ఆది, సోమ వారాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు నగర ప్రముఖులు గోవర్దన్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కిరణ్‌తో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం సుప్రభాతంతో పూజలు ప్రారంభమవుతాయని, ఉదయం 8 గంటలకు హోమం జరుగుతుందన్నారు. సాయంత్రం బాల వికాస్ హైస్కూలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందన్నారు. సోమవారం ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం గీతా పారాయణం, సాయంత్రం ఊంజల సేవ, శ్రీ కృష్ణ కీర్తనామృతం కార్యక్రమం, ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రాత్రి 7.00 గంటల నుంచి ద్వారకానగర్ వీధుల్లో స్వామిని ఊరేగించనున్నట్లు తెలిపారు.

❖ సెలవులు.. ఊర్లకు పరుగులు



కడప ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

వరుసగా సెలవులు రావడంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. కడప ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు పోటీ పడ్డారు. శని, ఆది వారాలతో పాటు, సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో తమ వాళ్ల దగ్గరికి చేరుకుని సరదాగా గడపాలని బయలుదేరారు. బస్సులు వచ్చిన వెంటనే సీట్లకోసం కిటికీల్లో దూరి ఇబ్బందులు ఎదుర్కొంటూనే ప్రయాణాలు చేశారు. ఆర్టీసీ అధికారుల మాత్రం ప్రయాణికుల సౌకర్యార్థం వీలైనన్నీ బస్సులు ఏర్పాటు చేశామని చెబుతున్నారు.

-కడప అర్బన్





బస్సులు ఎక్కేందుకు పోటీ పడుతున్న ప్రయాణికులు

ఆధిక్యంలో విశాఖ జట్టు



తలపడుతున్న విశాఖ-పశ్చిమ గోదావరి జట్లు

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ మైదానంలో విశాఖ, పశ్చిమగోదావరి జట్ల మధ్య నిర్వహిస్తున్న మ్యాచ్‌లో విశాఖ జట్టు ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండోరోజు శనివారం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన విశాఖ జట్టు 89.4 ఓవర్లలో 288 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులోని నితీష్‌కుమార్‌రెడ్డి 119, హేమంత్‌రెడ్డి 87 పరుగులు చేశారు. పశ్చిమ గోదావరి బౌలర్లు శశిరాజ్ 4, జాన్‌రిచర్డ్స్ 3 వికెట్లు తీశారు. విశాఖ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 120 పరుగుల ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమగోదావరి రెండోరోజు ఆట ముగిసే సమయానికి 10 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 21 పరుగులు చేసింది. జట్టులోని బాలాజీ 7, రూపేష్ పరుగులేమీ చేయకుండా క్రీజులో ఉన్నారు.

నెల్లూరు 88 ఆలౌట్:

కేఎస్‌ఆర్‌ఎం క్రీడామైదానంలో 34 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన నెల్లూరు జట్టు 58.3 ఓవర్లలో 88 పరుగులు చేసి ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా రెండోరోజు ఆటముగిసే సమయానికి 61 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. జట్టులోని సుశాంత్ 59, పవన్ 52 పరుగులు చేశారు. దీంతో కృష్ణాజట్టు 84 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. దీంతో రెండోరోజు ఆట ముగిసింది.

చిత్తూరు బౌలర్ల విజృంభణ

కేఓఆర్‌ఎం మైదానంలో 119 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన తూర్పుగోదావరి జట్టు 100.1 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌటైంది. జట్టులోని సూర్యచైతన్య 51, విజయ్ 37 పరుగులు, జశ్వంత్ 23 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లు లిఖిత్‌కుమార్ 3 వికెట్లు, దీపక్‌రామానుజయ 6 వికెట్లు తీశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు 81.1 ఓవర్లలో 230 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులోని ఎ. గౌతమ్ 59, కె. గౌతమ్ 66, లిఖిత్ 32 పరుగులు చేశారు. తూర్పుగోదావరి బౌలర్లు సందేష్ 5 వికెట్లు, హరినాథ్ 2 వికెట్లు తీశాడు. దీంతో చిత్తూరు జట్టు 70 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తూర్పుగోదావరి రెండోరోజు ఆటముగిసే సమయానికి 4 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా పరుగుల ఖాతా తెరవలేదు.



అండాలను తయారు చేసేవాడిని



ప్రొద్దుటూరు: నేను యుక్త వయసులో ఉన్నప్పుడు ప్రతి ఇంటా పెళ్లి పందిరి వద్ద శుభ సూచికంగా రెండు వైపులా కుండలు పెట్టే వారు. ఓ వైపు ఐదు కుండలు, మరో వైపు ఐదు కుండలను ఒక దానిపై మరొకటి పెట్టే వారు. వీటిని అవని కుండలు అంటారు. కుండల్లోనే వంటకాలను తయారు చేసే వారు. పెద్ద అండాలను కూడా మట్టితో తయారు చేసి ఇచ్చాను. ప్రత్యేంగా పరమాన్నం కోసం వీటిని తయారు చేసే వాడిని. నైవేద్యం మొదలు అన్ని వంటకాలను ఈ కుండల్లోనే చేస్తారు. నేడు కుండలు కనుమరుగయ్యాయి. - కంభం వేమయ్య, కుమ్మరి, కుమ్మరికొట్టాల, ప్రొద్దుటూరు.

సాక్షి వైఎస్సార్ జిల్లా Weekend 8&9 Sunday 13-8-2017

ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగిన ఇద్దరిని ఒక్కటి చేసేది పెళ్లి... అది ఎవరి విషయంలో ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరుగుతుందో తెలియదు.. గనుకనే (పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయించబడుతాయి) మ్యారెజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అన్నారు పెద్దలు.. అలాంటి వివాహాన్ని దాదాపు అందరూ ఘనంగా నిర్వహించుకునేందుకు తమ శక్తి మేరకు ప్రయత్నం చేస్తారు... అయితే కాలం మారుతున్న కొద్దీ పెళ్లి కళ తప్పుతోంది... గతంలో ఊరంతా సందడి ఉండేది... నేడు వారింట్లో మాత్రమే హడావుడి ఉంటోంది... అప్పుడు అన్నదమ్ముల పిల్లలు, బంధువులు, మిత్రులు కలసికట్టుగా పనులు పూర్తి చేసే వారు... ఇప్పుడు అంతా పని వారు, క్యాటరింగ్‌పై ఆధార పడాల్సి వస్తోంది... ఖర్చు తడిసి మోపెడవుతోంది... క్రమేణ అనురాగం, ఆత్మీయత కరువవుతోంది.





ఎడ్ల బండ్లకు లాంతర్లు కట్టుకుని వెళ్లాం



ప్రొద్దుటూరు: మా స్వగ్రామం దువ్వూరు మండలంలోని చల్లబసాయపల్లె. నేను 1952లో జన్మించాను. 1975 జూన్ 26న యల్లంపల్లెకు చెందిన నారాయణమ్మతో అల్లాడుపల్లెలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వివాహం జరిగింది. నాన్న చిన్న నారాయణరెడ్డి, పెద్దనాన్న పెద్ద నారాయణరెడ్డి గ్రామ మున్సబులుగా పని చేశారు. మాది ఉమ్మడి కుటుంబం. ఈ కారణంగా 16 గ్రామాల పరిధిలో బంధువులను, చుట్టుపక్కల వారిని పెళ్లికి ఆహ్వానించాం. దీంతో ఊరంతా సందడిగా కనిపించింది. నేటిలాగా చలువ పందిళ్లు కాకుండా తడికెలతో పందిరి వేసి టెంకాయపట్టలు కట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి వివాహానికి వచ్చారు. రెండు రోజులు ముందు నుంచి ఇంటిలో బంధువుల సందడి నెలకొంది. నెల రోజుల ముందు నుంచి ఇంటిలో సందడిగా ఉండేది. గ్రామంలోని రామాలయంలో సీతారామచంద్రులకు పూజలు చేసిన అనంతరం గ్రామ సరిహద్దు వరకు నన్ను ఊరేగించారు. అక్కడి నుంచి 10 ఎడ్ల బండ్లలో లాంతర్లు కట్టుకుని అల్లాడుపల్లెలోని కల్యాణ మండపానికి వెళ్లాం. ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించారు.

- డాక్టర్ మూలె రామమునిరెడ్డి, విశ్రాంత తెలుగు పండితుడు, ప్రొద్దుటూరు

విశ్రాంత ఉపాధ్యాయుడు రామమునిరెడ్డి పెళ్లి నాటి ఫొటో





అబ్బినేని హనుమంతునాయుడు ఇంట్లో ఉన్న పాయసం చేసే రాగి అండ

పెళ్లంటే..

పందిళ్లు.. సందళ్లు

పెళ్లి వ్యయం లక్ష రూపాయలకుపై మాటే..

సింహాద్రిపురం: మాది అనంతపురం జిల్లా పుట్లూరు మండలం గరుగుచింతలపల్లె స్వగ్రామం. నా కుమారుడు శివశంకర్ పెళ్లి నిడివెల్లలో ఇటీవల జరిపించా. లక్ష రూపాయలకు పైగా వ్యయమైంది. కల్యాణ మండపం అద్దె, బ్యాండు మేళాలు, ఫొటోగ్రఫీ, క్యాటరింగ్, ఫ్లెక్సీలు, డెకరేషన్ రవాణాకు వ్యయమైంది. 30 ఏళ్ల క్రితం నా వివాహానికి రూ.15 వేలలోపే అయింది.


- ఓబుళపతి(పెళ్లి కుమారుడు తండ్రి), పుట్లూరు




ఆకాశమంత పందిరి

కడప కార్పొరేషన్: ఆకాశమంత పందిరి వేసి, భూదేవి అంత చాప వేసి పెళ్లి చేశారని జానపద కథల్లో విన్నాం. ఇటీవలి కాలంలో ఆ స్థాయిలో పెళ్లి చేసుకోవాలన్న ఉత్సుకత చాలా మందిలో పెరిగింది. కొన్ని పెళ్లిళ్లు అత్యంత సాధారణంగా ఒక పూటలో ముగించేస్తున్నారు కూడా. వివాహం వైభవోపేతంగా జరగడానికి అత్యంత ఖరీదైన, సకల సౌకర్యాలు ఉన్న కల్యాణ మండపాలను ఎన్నుకుంటున్నారు. జిల్లాలో ప్రధాన వ్యాపార కేంద్రాలైన కడప, ప్రొద్దుటూరులో ఖరీదైన కల్యాణ మండపాలతోపాటు, దిగువ, మధ్య తరగతి ప్రజలకు అనువైన కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. కడప శివార్లలోని మేడా కన్వెన్షన్ సెంటర్, శ్రీ శ్రీనివాస గార్డెన్, శ్రీ రాజరాజేశ్వరి, ఆదిత్య కల్యాణ మండపాలు, ప్రొద్దుటూరు బైపాస్‌లో ఉన్న శ్రీదేవి కల్యాణ మండపాలు ఖరీదైనవిగా గుర్తింపు పొందాయి. మేడా కన్వెన్షన్ సెంటర్‌లో ఒక వివాహానికి సుమారుగా రూ.1.80 లక్షల బాడుగ ఉంది. శ్రీ శ్రీనివాసలో రూ.1.20 లక్షలు, ఆదిత్య కల్యాణ మండపం, శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్‌లో లక్ష రూపాయల వరకు బాడుగ ఉంది. ప్రొద్దుటూరులోని శ్రీదేవి కల్యాణ మండపంలో రూ.1.40 లక్షలు బాడుగ ఉన్నట్లు తెలిసింది. కడప నగరపాలక సంస్థకు చెందిన వైఎస్ఆర్ ఆడిటోరియం, పోలీసు వారి ఉమేష్ చంద్ర కల్యాణ మండపం, పద్మశాలీ కల్యాణ మండపం, మానస, ఏపీ టూరిజం వారి హరిత ఫంక్షన్ హాల్స్ బాడుగకు తీసుకోవాలంటే రూ.20 నుంచి రూ.40 వేల వరకు బాడుగ చెల్లించాల్సి ఉంటుంది.

శుభలేఖ భద్ర పరుచుకున్నా..



ఖాజీపేట: 1960లో కొటింగురువాయపల్లెకు చెందిన ఇరగంరెడ్డి మునిరెడ్డి కుమార్తె వివాహానికి సంభందించిన పెండ్లి పత్రికను మేనల్లుడు ప్రతాప్‌రెడ్డి ఎంతో జాగ్రత్తగా భద్రపరిచారు. అలనాటి వివాహాలకు గుర్తుగా దాచి పెట్టినట్లు ఆయన తెలిపారు.



పల్లకీలో ఊరేగింపు

ఖాజీపేట: ఆనాడు వధూవరులను పల్లకీలో ఊరేగింపు చేసే సంప్రదాయం ఉండేది. ఖాజీపేట మండలంలో తాతా నరసింహులు, లక్ష్మీదేవమ్మ వివాహం 1955లో జరిగింది. వారిని పల్లకీపై కూర్చొబెట్టి ఊరేగింపు నిర్వహించారు. 1980లో సుంకు నాగభూషణం, నాగమణి వివాహం ఘనంగా నిర్వహించారు. వారిని పల్లకీలో ఊరేగింపు చేశారు.

నాడు ఊరంతా పండగ • నేడు ఆ ఇంట్లో సందడి

కడప కల్చరల్ :

పెళ్లంటే కేవలం రెండు కుటుంబాలు.. రెండు గ్రామాలకే కాదు.. చుట్టూ పదహారు ఊళ్లకు పెద్ద పండుగ లాంటిది. పాతతరం వారిని నిన్నటి వారి వివాహాల గురించి కదిపితే ముసి ముసి నవ్వులతో తీపి జ్ఞాపకాలలోకి జారిపోతారు. నాటి మధురమైన సంఘటనలను తలచుకుని మైమరిచిపోతారు. ప్రస్తుతం జరుగుతున్న పెళ్లిళ్ల గురించి చెప్పమంటే చేదు మందు తాగిన వారిలా ముఖం అదోలా పెడుతారు. 'ఇప్పటివన్నీ ప్లాస్టిక్ పెళ్లిళ్లు. వీటిలో ఆప్యాయత, ఆత్మీయతలు కనిపించడం లేదు' అంటూ ఈసడించుకుంటున్నారు. నాడు చలువ పందిళ్లు, మామిడి, కొబ్బరి పిలకల అలంకరణ.. నేడు షామియానాలు, సీరియల్ సెట్లు. నాడు ఆత్మీయులే వంటల వారుగా నడుం బిగించేవారు. అనురాగం రంగరించి కొసరి వడ్డించే వారు. నేడు కేటరింగ్ బాయిస్ వద్ద ప్లేటు చాచక తప్పడం లేదు. నాడు మనసును తాకే మంగళ వాయిద్యాలు. నేడు దడదడ లాడించే బ్యాండు మేళాలు.. ఇదీ నిన్నటి, నేటి పెళ్లి సందడి. అంతే కాదు నలుగు పెట్టడం, వక్క పెట్టడం, మేనమామ సాంగ్యాలు చేయడం, మంగళ స్నానాలు, బాసికాల అలంకరణ, బుగ్గన చుక్క, అరుంధతి నక్షత్ర దర్శనం ఇదీ నాటి పెళ్లి సంప్రదాయం. మొత్తం పది రోజుల పాటు రోజూ ఓ సంప్రదాయంతో పెళ్లి కార్యక్రమాలు. నేడు అవన్నీ తీపి కలలుగా మిగిలిపోయాయి.

ఇప్పుడంతా బఫే

ఇప్పుడు వివాహాల విందు పూర్తిగా కేటరింగ్ అదుపులో ఉంటోంది. పెళ్లికి వచ్చిన వారు నేరుగా వేదికపైకి వెళ్లి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అటునుంచి అటే డైనింగ్ హాలుకు వెళుతున్నారు. అట్ట బొచ్చెలు (పేపర్‌ప్లేట్లు) దక్కించుకుని భోజనం కోసం క్యూలైన్‌లో నిలబడాల్సి వస్తోంది. మనవంతు రాగానే వడ్డించే కుర్రాడి ముందు ప్లేటు చాచాలి. స్వీటు, కలర్‌రైస్, మామూలు రైస్, పప్పు, సాంబారు తదితరాలు దక్కిన వరకు వారి విదిలింపులతోపాటు చేజిక్కించుకోవాలి. వడియాలు, బీడాలు, అరటిపండ్లు, ఐస్‌క్రీమ్, వగైరాలు ఆ పక్కనే ఉంటాయి. దానికి క్యూ పెద్దగానే ఉంటుంది. మారు అన్నం కావాలంటే తోపులాట తప్పదు. క్యూలో నిలబడలేని వారు, ఆత్మాభిమానం కాస్త ఎక్కువ గలవారు భోజనాలు చేయకుండానే వెళ్లిపోతున్నారు.



ఆహ్వానం

పాతికేళ్ల క్రితం వరకు అనుబంధాలు, ఆత్మీయతలే వివాహాలను నిర్వహించేది. ఓ ఇంట పెళ్లంటే చిన్నాన్న, పెదనాన్నలు, మామయ్యలు జట్లు జట్లుగా 'అరిటాకు పెళ్లి పత్రికల'తో పెళ్లి పిలుపులకు సిద్ధమయ్యేవారు. ఊర్లో పరిచయం లేని వారిని సైతం ఒకటికి రెండుమార్లు ఆహ్వానించేవారు. ఆ పిలుపులో బాధ్యతను గుర్తు చేసేవారు. ఇతర కులాల వారిని కూడా తప్పక రావాలని ఆహ్వానించడమే కాకుండా పెళ్లికి సంబంధించి వారికి కొన్ని బాధ్యతలు సైతం అప్పగించే వారు.


ఆత్మీయత ఏదీ?

ఇపుడంతా 'టైం లేదు' అనే వ్యవహారమే! అబ్బాయికి, అమ్మాయికి సెలవులు లేవు అంటూ వధూవరుల తల్లిదండ్రుల హడావుడి. ఆర్థికంగా ఉన్న వారికి ఖరీదైన ఆహ్వాన పత్రాలు, మిగతా వారి కోసం పత్రికల్లో 'సమయం లేదు, ఇదే పిలుపు అని భావించి పెళ్లికి రండి' అంటూ దినపత్రికల్లో ప్రకటనలతో సరిపెడతారు. మరీ దగ్గరి వారనుకుంటే వాట్సాప్ లేదా మొబైల్‌లో మెసెజ్‌లు పెట్టేస్తున్నారు.

పనుల్లో అంతా తామై..

అప్పట్లో వారం నుంచి 12 రోజుల పెళ్లిళ్లు జరిగేవి. నెల రోజుల ముందే ఆయా గ్రామాల్లో హడావిడి మొదలయ్యేది. ఊర్లోని దేవాలయాల వద్ద పెళ్లి కుమార్తె తండ్రి సూచన మేరకు భారీ పందిళ్లు వేసే వారు. తరలి రానున్న బంధుమిత్రుల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించే వారు. ఊర్లోని అన్ని కులాల వారు వంటలకు కావాల్సిన పొడులు, పచ్చళ్లు సిద్ధం చేయడంలోనూ, పిండి వంటల తయారీలోనూ బిజీ అయ్యే వారు.

జీవి చెట్టుకు పూజలు చేసే వారు



ప్రొద్దుటూరు: ఆ రోజుల్లో పెళ్లి పీటలను ప్రత్యేకంగా తయారు చేసేవాడిని. పెళ్లికి ముందు రోజు పెళ్లి కొడుకు కుటుంబ సభ్యులు మంగళవాయిద్యాలతో గ్రామ పరిధిలోని జీవి చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేసి టెంకాయ కొట్టేవారు. అక్కడ చెట్టు ఎక్కి పాలకొమ్మలను కొట్టి తమకు ఇచ్చేవారు. తయారు చేసిన పెళ్లి పీటలను అప్పగించే వాడిని. ఈ సందర్భంగా పెళ్లింటి వారు ఐదు అరపడుల బియ్యం, పావు కందిబేడలు, ఒకటిన్నర కేజీ బియ్యం, చింతపండు మాకు ఇచ్చేవారు. జీవి చెట్టుతో తయారు చేసి తెడ్డు కట్టె, బాసికాలను తయారు చేసి ఇచ్చేవాడిని. ఈ తెడ్డు కట్టెతోనే పెళ్లి రోజున పరమాన్నం చేసే వారు. నా ఇంటి వద్దకు పెళ్లి వారు మంగళవాయిద్యాలతో వచ్చి వీటిని తీసుకెళ్లేవారు. నేడు అలాంటి సంప్రదాయం లేదు. కేవలం డబ్బు ఇచ్చి పెళ్లి పీటలను పట్టుకెళుతున్నారు. తెడ్డు ఎక్కడా లేదు. - చిన్నయ్య ఆచారి, ఆచార్ల కాలనీ, ప్రొద్దుటూరు.

తగ్గుతున్న ప్రేమాభిమానాలు



రాజంపేట టౌన్: నా వివాహం 1969లో జరిగింది. అప్పుడు వివాహమంటే బంధువులు, మిత్రులు, గ్రామ ప్రజలు ఓ పండుగలా చాలా సంప్రదాయబద్ధంగా చేసేవారు. ఇప్పుడు ఆ సంప్రదాయం, ఆ వాతావరణం మచ్చుకైనా కనిపించడం లేదు. మనుషుల మధ్య ప్రేమాభిమానాలు రోజు, రోజుకు తగ్గిపోతున్నాయి.

- జనార్ధన స్వామి, ప్రముఖ పురోహితుడు, రాజంపేట